వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, డిసెంబరు 13, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## కేంద్ర మాజీమంత్రి శివ్‌రాజ్ కన్నుమూత



లాతూర్: కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి, పంజాబ్ మాజీ గవర్నర్ శివ్‌రాజ్ పాటిల్ శుక్రవారం కన్నుమూశారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. అనారోగ్యంతో లాతూర్‌లోని తన ఇంట్లో ఆయన తుది శ్వాస విడిచారు. లాతూర్ లోక్‌సభ నుంచి ఆయన ఏడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 1991-96 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. కేంద్రంలో హెూం, రక్షణ, వాణిజ్య, శాస్త్ర సాంకేతిక రంగాల మంత్రిగా వ్యవహరించారు. ముంబైలో 11/26 ఉగ్రదాడి తర్వాత కేంద్ర హెూం మంత్రి పదవికి రాజీనామా చేశారు.

# మృత్యులోయ

## మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో లోయలోకి ప్రైవేటు బస్సు బోల్తా.. 9మంది దుర్మరణం

- 22 మందికి తీవ్ర గాయాలు
- మరో ఆరుగురికి స్వల్ప గాయాలు
- చిత్తూరు నుంచి ఈ నెల 6న 37 మందితో తీర్థయాత్రలకు బయల్దేరిన బస్సు
- అరకు నుంచి భద్రాచలం వెళ్తుండగా ఘటన
- డ్రైవర్ అతివేగం, దట్టమైన పొగమంచు కారణంగా కనిపించని రోడ్డు
- మలుపులో బస్సు వేగాన్ని అదుపు చేయలేకపోయిన డ్రైవర్

విశాఖపట్నం: దుర్గమ్మ.. చినవెంకన్న.. శివయ్య.. దత్తాత్రేయుడు.. సూర్యనారాయణుడు.. సింహాద్రి అప్పన్న.. అందరి దర్శనం చేసుకున్నారు. భద్రాచలం సీతారాముల్ని దర్శించుకునేందుకు బయల్దేరారు. అంతలోనే పొగమంచు పగబట్టింది. రోడ్డు మలుపు మృత్యువుగా మారి 9 మందిని పొట్టనపెట్టుకుంది. తీర్థయాత్ర చివరి ఘట్టానికి చేరుకుంటున్న

2లో





## నేడు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ

మెస్సీ, రేవంత్ టీంల ఫుట్‌బాల్ మ్యాచ్ చూసేందుకు రాక



## పంచాయతీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం షురూ

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ పాలనపై ప్రజలు విసిగిపోయారు
- అధికార పార్టీ అరాచకాలను బీఆర్ఎస్ కార్యకర్తలు ఎదిరించారు

2లో



## శ్రీకాకుళం వాసిగా ఎంతో గర్వించదగ్గ క్షణం

- పొందూరు ఖాదీకి ప్రతిష్ఠాత్మక జీఐ ట్యాగ్ గుర్తింపు
- శ్రీకాకుళం వారసత్వానికి లభించిన గౌరవమన్న కేంద్రమంత్రి
- ఏళ్ల నిరీక్షణ, అవిశ్రాంత కృషి ఫలించిందని హర్షం
- నేత కార్మికుల జీవనోపాధి మెరుగుపడుతుందని ఆశాభావం

# ఉప్పల్‌లో ఫుట్‌బాల్ పండుగ

- లియోనెల్ మెస్సీ ఆటను వీక్షించేందుకు భాగ్యనగరం ఉత్సాహం
- సీఎం రేవంత్‌తో కలిసి 20 నిమిషాల ప్రత్యేక మ్యాచ్
- హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ భవిష్యత్తుకు నాంది కావనున్న ఈవెంట్




హైదరాబాద్: ఎన్నాళ్లుగా ఎదురుచూస్తున్న క్షణం నేడు నిజమవుతోంది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఆటను ప్రత్యక్షంగా వీక్షించే అరుదైన అవకాశం భాగ్యనగరానికి దక్కింది. శనివారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరగనున్న ప్రత్యేక మ్యాచ్‌కు నగరం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. అభిమానుల కేరింతలు, ఉత్సాహభరిత నినాదాలు, ఫుట్‌బాల్ జెర్సీలతో రోడ్లన్నీ సందడిగా మారాయి. ఈ మ్యాచ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మెస్సీతో కలిసి సుమారు 20 నిమిషాల పాటు మైదానంలో ఆడనుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో క్రికెట్, బ్యాడ్మింటన్, టెన్నిస్, హాకీ వంటి క్రీడలకు విస్తృత ఆదరణ ఉన్నప్పటికీ, ఫుట్‌బాల్‌కు అంతగా పెద్ద స్థానం లభించలేదు. అయితే మెస్సీ వంటి ప్రపంచ స్థాయి ఆటగాడు నగరానికి రావడం, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్న ఈ మ్యాచ్ హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ భవిష్యత్తుకు మలుపుతిప్పే ఘట్టంగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఈవెంట్ తర్వాత పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో ఫుట్‌బాల్ క్లబ్‌లు, శిక్షణ కార్యక్రమాల పట్ల ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉందని క్రీడాభిమానులు

(మిగతా 2వ పేజీలో)



## ప్రభాకర్‌రావు సరెండర్ కావాల్సిందే..

- ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎస్ఐబీ చీఫ్‌కు సుప్రీంకోర్టులో భారీ షాక్
- నేటి ఉదయం 11 గంటలకు సిట్ ఎదుట లొంగిపోవాలని ఆదేశం
- కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు గ్రీన్ సిగ్నల్



## కమలదళంలో మిశ్రమ స్పందన

- తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై భిన్నాభిప్రాయాలు
- ఒకవైపు 200 సర్పంచ్ స్థానాల్లో గెలుపుపై సంతోషం
- గ్రామాల్లో పరిస్థితిని సానుకూలంగానే చూడాలంటున్న కొందరు నేతలు
- ఆశించిన ఫలితాలు రాలేదనే నిరాశ మరోవైపు...
- 8 మంది చొప్పున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇద్దరు ఎమ్మెల్సీలు గెలిచినా.. ఆ స్థాయిలో ప్రాతినిధ్యం రాలేదనే అభిప్రాయం

2లో



## విశాఖకు ఐటీ కళ.. ఒకేరోజు 4 కంపెనీలకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- విశాఖలో నాలుగు కొత్త ఐటీ కంపెనీల ఏర్పాటు
- మొత్తం రూ. 282 కోట్లకు పైగా పెట్టుబడులు
- దాదాపు 4,300 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు
- టెక్ తమ్మిన, నాన్ రెల్, ఏసీఎన్, ఇమాజిన్నోవేట్ సంస్థల రాక

వాయిస్ టుడే

శనివారం, డిసెంబరు 13, 2025

## నేడు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ

హైదరాబాద్: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శని వారం హైదరాబాద్‌కి వస్తున్నారు. ఉప్పల్ స్టేడియం వేదికగా మెస్సీ వర్సెస్ రేవంత్ టీంల ఫుట్‌బాల్ మ్యాచ్ చూసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు రాహుల్ రానున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ ప్రకారం రాత్రి ఆయన ఢిల్లీ తిరిగి వెళ్లనున్నారు. కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం 2:15 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయ ల్దేరనున్న రాహుల్ గాంధీ సాయంత్రం 4:15 గంటలకు శంషాబాద్ అంతర్జాతీయ విమానా శ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి సాయంత్రం 5 గంటలకు ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్తారు. అక్కడ రెండు గంటల పాటు విశ్రాంతి తీసుకోనున్న రాహుల్ గాంధీ రాత్రి 7:15 గంటలకు బయల్దేరి 7:55 నిమిషాలకు ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంకు చేరుకుంటారు. మెస్సీ టీంతో రేవంత్ టీం ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షిస్తారు. ఆ తర్వాత రాత్రి 9:15 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి బయల్దేరుతారు. 10:30 గంటలకు ఎయిరిండియా విమానంలో ఢిల్లీ వెళ్తారు.

## విశాఖకు ఐటీ కళ.. ఒకేరోజు నాలుగు కంపెనీలకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన



ఆంధ్రప్రదేశ్‌కు ఐటీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ఒకేరోజు నాలుగు ప్రముఖ ఐటీ సంస్థల ఏర్పాటుకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ కంపెనీల ద్వారా నగరంలోకి రూ. 282.60 కోట్ల పెట్టుబడులు రానుండగా, సుమారు 4,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. మంత్రి లోకేశ్ భూమిపూజ చేసిన సంస్థల వివరాలు ఇలా ఉన్నాయి. భీమిలి సమీపంలోని కాపులుప్పాడలో ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ సంస్థ రూ.140 కోట్ల పెట్టుబడితో తన క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుండగా, దీని ద్వారా అత్యధికంగా 2,600 మందికి ఉద్యోగాలు రానున్నాయి. మధురవాడ ఐటీ హిల్-2లో టెక్ తమ్మిన సంస్థ రూ. 62 కోట్లతో ఏర్పాటు చేస్తున్న యూనిట్ ద్వారా 500 మందికి, నాన్ రెల్ టెక్నాలజీస్ సంస్థ రూ. 50.60 కోట్ల పెట్టుబడితో 567 మందికి ఉపాధి కల్పించనున్నాయి. ఇదే ప్రాంతంలో ఏసీఎన్ ఇన్ఫోటెక్ సంస్థ రూ. 30 కోట్ల పెట్టుబడితో మరో 600 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఈ సంస్థ 12 నెలల్లో తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఆయా కంపెనీల సీఈవోలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం వాసిగా ఎంతో గర్వించదగ్గ క్షణం

శ్రీకాకుళం జిల్లాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత పొందూరు ఖాదీకి ప్రతిష్ఠాత్మక భౌగోళిక సూచిక (జీఐ ట్యాగ్) లభించింది. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఒక శ్రీకాకుళం వాసిగా గర్విస్తున్నానని పేర్కొన్నారు. "శ్రీకాకుళం వాసి గా నాకు ఎంతో గర్వించదగ్గ క్షణం ఇది. ఎన్నో సంవత్సరాల నిరీక్షణ అవిశ్రాంత కృషి, లెక్కలేనన్ని సమావేశాలు, డాక్యుమెంటేషన్, ఫాలోఅప్‌ల తర్వాత, పొందూరు ఖాదీకి ప్రతిష్ఠాత్మకమైన జీఐ ట్యాగ్ లభించడం నాకు ఎంతో అనందంగా ఉంది. ఇది కేవలం ఒక వస్త్రానికి వచ్చిన గుర్తింపు మాత్రమే కాదు... శ్రీకాకుళం చేనేత కార్మికుల వారసత్వానికి లభించిన గౌరవం. మన శ్రీకాకుళం గర్వం ఇప్పుడు నేడు దేశానికే గర్వకారణం. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమైన పాత్ర పోషించిన, మహాత్మా గాంధీ గారికి ప్రియమైన పొందూరు ఖాదీ ప్రతి నూలు పోగులో తరాల చరిత్రను మోస్తుంది. ఎన్నో కష్టాలు వచ్చినా మన నేత కార్మికులు తమ కళను వదల్లేదు. వారి ఓర్పు, నైపుణ్యం, నమ్మకం ఈ సంప్రదాయాన్ని సజీవంగా ఉంచాయి. వారి చేతులు కేవలం వస్త్రాన్ని మాత్రమే కాదు ఒక గుర్తింపును నేసాయి. ఈ జీఐ ట్యాగ్ సాధనలో అండగా నిలిచిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. తరతరాలుగా ఈ కళను కాపాడిన మన నేత కార్మికులకు ఈ గౌరవం అంకితం. ఈ జీఐ ట్యాగ్ వారి గుర్తింపును మరింత బలోపేతం చేస్తుంది, వారి జీవనోపాధిని మెరుగుపరుస్తుంది, పొందూరు ఖాదీకి ప్రపంచ స్థాయిలో కొత్త వైభవం తెస్తుంది" అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## కమలదళంలో మిశ్రమ స్పందన

హైదరాబాద్: తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో పార్టీ సాధించిన ఫలితాలపై కమల దళంలో మిశ్రమ స్పందన వ్యక్తమౌతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 200 సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించడంపై బీజేపీ నాయకులు ఒకవైపు సంతోషం వ్యక్తం చేస్తున్నా.. పార్టీ బలం పెరుగుతోందని ప్రస్తుతం ఉన్న భావనకు అనుగుణంగా, ఆశించిన ఫలితాలు రాలేదనే అభిప్రాయం మరోవైపు విన్పిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే, లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ, కౌన్సిల్ ఎన్నికల్లో మూడింట్లో రెండు సీట్లు గెలుపొందాక.. ప్రజల్లో పార్టీ పట్ల సానుకూలత క్రమంగా పెరుగుతోందని రాష్ట్ర నేతలు అంచనా వేశారు. అయితే ఈ పరిస్థితులకు తగ్గట్టుగా గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ విస్తరణ జరుగుతోందా లేదా అన్న సందేహాలు కొందరిలో వ్యక్తమౌతున్నాయి.ప్రస్తుత ఫలితాలను బట్టి చూస్తే వివిధ ఎన్నికల్లో గెలిచినంత స్థాయిలో గ్రామాల్లో పార్టీకి ఆశించిన ప్రాతినిధ్యం రాలేదని అంటున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలనేవి పార్టీ రహితంగా, రాజకీయ పార్టీల ఎన్నికల చిహ్నాలు లేకుండా జరిగేవే అయినా, గ్రామాల్లో మద్దతుదారులను, కార్యకర్తలు, నాయకులను పార్టీలు వెనుకనుంచి బలపరుస్తాయనే విషయం తెలిసిందే. కాగా పార్టీలు క్షేత్రస్థాయిలో బలపడేందుకు, విస్తరణకు ఈ ఎన్నికలు కీలకమనే విషయం కూడా ప్రతి ఒక్కరికీ తెలిసిందే. అయినా బీజేపీ ఈ విషయాన్ని కాస్త తేలిగ్గా తీసుకుందని, ముఖ్యంగా నామినేషన్ల దాఖలుకు ముందు జిల్లా, మండల నాయకులతో రాష్ట్ర నాయకత్వం పెద్దగా సమన్వయంతో వ్యవహరించిన దాఖలాలు లేవనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఉప్పల్‌లో ఫుట్‌బాల్ పండుగ





భావిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో మెస్సీతో పాటు లూయిస్ సూయారేజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ స్టార్లు కూడా పాల్గొననుండటంతో ఉత్సాహం అంబరాన్ని తాకుతోంది. ప్రపంచ విజేతల ఆటను ప్రత్యక్షంగా చూడటం యువతకు అపూర్వ అనుభవంగా మారనుంది. ముఖ్యంగా మెస్సీ నిర్వహించనున్న ఫుట్‌బాల్ క్లినిక్ ద్వారా చిన్నారులు, యువ ఆటగాళ్లు శిక్షణ పొందే అవకాశాలు లభించనున్నాయి. దీని వల్ల స్థానిక ఆటగాళ్లలో నైపుణ్యం, క్రీడా ప్రమాణాలు పెరిగే అవకాశాలు విస్తరిస్తాయని విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తంగా చూస్తే ఉప్పల్ స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ కేవలం ఒక ఫుట్‌బాల్ ఆట మాత్రమే కాదు. హైదరాబాద్‌ను 'సాకర్ సిటీ'గా నిలబెట్టే దిశగా ముందడుగు వేయించడంతో పాటు, నగర క్రీడా సంస్కృతికి కొత్త ఉత్సాహాన్ని నింపే చారిత్రక ఘట్టంగా నిలవనుందని క్రీడాభిమానులు విశ్వసిస్తున్నారు.

## ప్రతి ఒక్కరినీ చంద్రుడిపైకి తరలించాలా?

### 'భూకంపాల'పై పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: దేశంలో 75 శాతం జనాభా భూకంపాల ముప్పు ఎదుర్కొంటోందని.. భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేలా అధికారులకు ఆదేశాలివ్వాలని దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీం కోర్టు కొట్టేసింది. 'ముప్పు ఉందని ప్రతి ఒక్కరి నివాసాన్ని చంద్రుడిపైకి మారుద్దామా?' అని ధర్మాసనం పిటిషర్‌ను ప్రశ్నించింది. ఇటీవల జపాన్‌లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ పేర్కొనగా.. మొదట మనం ఇక్కడికి అగ్ని పర్వతాలను తీసుకొచ్చాక జపాన్‌తో పోల్చుకోవచ్చని బెంచ్ చెప్పి ంది. 'దీనిపై విధాన నిర్ణయాలు అవసరం. ఈ విషయమై కేంద్రం చర్యలు తీసుకోవాలి. ఈ కోర్టు ఏమీ చేయలేదు. అందుకే ఈ పిటిషన్‌ను కొట్టేస్తున్నాం' అని తెలిపింది. భూకంప ముప్పుపై కొన్ని వార్తా పత్రికల నివేదికలను ప్రస్తావించగా వాటి గురించి తమకు బాధ లేదని కోర్టు తెలిపింది.

## పంచాయతీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం షురూ



హైదరాబాద్: పంచాయతీ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటాయని ప్రచారం జరిగినా రేవంత్ పాలనా వైఫల్యంతో ప్రజలు పూర్తిగా విసిగిపోయినట్లు గురువారం వెలువడిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని ఈ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'తొలిదశ పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా హోరాహోరీగా పోరాడి సర్పంచులుగా, వార్డుమెంబర్లుగా అనేక మంది బీఆర్ఎస్ మద్దతుదారులు గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ హత్యారాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచకపర్వాన్ని ఎదుర్కొని బీఆర్ఎస్ కార్యకర్తలు నిలబడ్డారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనల పేరిట ప్రచారం చేశారు. పోటీ చేసిన స్థానాల్లో కనీసం 44 శాతం సర్పంచ్ పదవులు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా రాకపోవడం రేవంత్ ప్రభుత్వంపై పెరిగిన ప్రజా వ్యతిరేకతకు నిదర్శనం. మరో మూడేళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగనున్నా గ్రామాల్లో అభివృద్ధి జరగదని గ్రామీణ ఓటర్లు నిర్ధారణకు వచ్చినందునే కాంగ్రెస్‌కు ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయి. చాలా చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు స్వల్ప ఓట్ల తేడాతో గెలవడం ఆ పార్టీ పతనాన్ని సూచిస్తోంది. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయం. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యం'అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రభాకర్‌రావు సరెండర్ కావాల్సిందే..

న్యూఢిల్లీ: సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు. తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి.ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో గురువారం గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ఆయనను అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు సవరించింది. తక్షణమే ఆయన విచారణాధికారుల ఎదుట లొంగిపోవాలని, కస్టోడియల్ విచారణకు సహకరించాలని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట హాజరుకావాలని స్పష్టం చేసింది. కస్టడీ సమయంలో ఆయనపై ఎలాంటి థర్డ్ డిగ్రీ ప్రయోగించరాదని, శారీరక హింసకు గురిచేయకూడదని చెప్పింది. ఆయన వయసును దృష్టిలో ఉంచుకుని గౌరవంగా వ్యవహరించాలని సూచించింది. తదుపరి విచారణను డిసెంబర్ 19కి వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ ప్రభాకర్ రావు అధికార దుర్వినియోగానికి పాల్పడటమే కాకుండా, సాక్ష్యాధారాలను పకడ్బందీగా ధ్వంసం చేశారని చెప్పారు. 2023 నవంబర్ 29న ఎన్నికలకు సరిగ్గా ఒకరోజు ముందు ప్రభాకర్ రావు సంతకంతో 50 కొత్త హార్డ్ డిస్క్‌లను కొనుగోలు చేశారని తెలిపారు. 30న అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని, డిసెంబర్ 2న రికార్డులన్నింటినీ ధ్వంసం చేయాలని ప్రభాకర్ రావు ఆదేశించారని చెప్పారు. డిసెంబర్ 4న ఫలితాలు వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు రాజీనామా చేశారని, వెళ్లేముందు కంప్యూటర్ల నుంచి 50 పాత హార్డ్‌డిస్క్‌లను తీయించి, వాటిని కట్టర్లతో కోయించి నదిలో పారేయించారన్నారు. 'ఆయన చాలా తెలివైన అధికారి.. ఆధారాలు లేకుండా చేశారు' అని వ్యాఖ్యానించారు. ప్రభాకర్ రావు ఏమాత్రం సహకరించడం లేదని సిట్ తరఫు సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూథ్రా చెప్పారు. ప్రభాకర్ రావు తరఫున సీనియర్ న్యాయవాది రంజిత్ కుమార్ వాదనలు వినిపిస్తూ.. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్య అని పేర్కొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు) 2021లో చేసిన ప్రసంగాన్ని ఆయన కోర్టులో చదివి వినిపించారు. 'ప్రభాకర్ రావు.. రిటైర్ అయ్యాక ఇంట్లో ఉన్నా సరే, హోంగార్డును పంపి కాలర్ పట్టుకుని ఈడ్చుకొస్తాం' అని రేవంత్ రెడ్డి హెచ్చరించారని, ఇప్పుడు ఆ పగ తీర్చుకుంటున్నారని రంజిత్ కుమార్ వాదించారు.

## మృత్యులోయ



(మొదటి పేజీ తరువాయి)

సమయంలో మృత్యులోకానికి చేరుకున్నారు. నిన్నటివరకూ తమతో ప్రయాణించిన వారు.. ఇప్పుడు విగతజీవులుగా మారిపోయారని తెలిసి కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. చిత్తూరులో మొదలైన ప్రయాణం.. చింతూరు సమీపంలో శాశ్వతంగా ఆగిపోయింది. తులసిపాక ఘాట్ రోడ్డులో బస్సు అదుపుతప్పి లోయలో పడిపోవడంతో 9 మంది మృతి చెందగా.. 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరికి ప్రాణాపాయం లేదని వైద్యులు చెబుతున్నారు. గాయపడిన వారికి చింతూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించారు. సాయంత్రం మృతదేహాలను, తీవ్రంగా గాయపడిన నలుగురు క్షతగాత్రులను అంబులెన్సులలో చిత్తూరు పంపించారు. మిగతా క్షతగాత్రులను మినీ బస్సుల్లో వారి స్వగ్రామాలకు పంపించారు.

**రాజుగారి మెట్ట వద్ద..**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు%-%మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో తులసిపాకలోని రాజుగారి మెట్ట వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. బస్సు అరకు నుంచి భద్రాచలం వెళ్తుండగా శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదం సంభవించింది. మొత్తం 37 మంది ప్రయాణిస్తున్న బస్సులో 32 మంది తీర్థయాత్రలకు వచ్చిన వారు కాగా.. ఒకరు ఆర్గనైజర్, ఇద్దరు వంట మనుషులు ఉన్నారు. ఇద్దరు డ్రైవర్లు కలిపి మొత్తం 37 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఇందులో డ్రైవింగ్ చేస్తున్న మొదటి డ్రైవర్‌కు గాయాలు కాగా.. పక్కనే ఉన్న మరో డ్రైవర్‌కు చేయి విరిగింది. వీరిలో 9 మంది మృతి చెందారు. 22 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ఆరుగురు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. మృతులంతా చిత్తూరు జిల్లా వారే. ఘటనా స్థలంలో 3 అంబులెన్స్‌లు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన 22 మందికి చింతూరు ఆస్పత్రిలో చికిత్స అందించారు. గాయపడిన వారిలో ఒకరికి తలకు గాయం కావడంతో.. మొదట్లో భద్రాచలం ఆస్పత్రికి తరలిద్దామనుకున్నారు. అయితే, ఇబ్బందేమీ లేదని తేలడంతో చింతూరు ఆస్పత్రిలోనే చికిత్స అందించారు. చిత్తూరు నగర చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 32 మంది పుణ్యక్షేత్రాల దర్శనం కోసం టూర్ వేసుకునున్నారు. వీరిలో 20 మంది మహిళలున్నారు. ఈ నెల 6న మిట్టూరులోని విఘ్నేశ్వర ట్రావెల్స్‌కు చెందిన ఏపీ 39 యూఎం 6543 నంబర్ బస్సులో బయలుదేరారు. మురకం బట్టుకు చెందిన రామ్మూర్తి అనే ప్రైవేట్ ఏజెంట్ ద్వారా బస్ బుక్ చేసుకున్నారు. తొలుత కోటప్పకొండ, అమరావతి, మంగళగిరి, విజయవాడ కనకదుర్గమ్మ, ద్వారకాతిరుమల, భీమవరం, పాలకొల్లు, అంతర్వేది, ద్రాక్షారామం, పెనుగొండ, సామర్లకోట, పిఠాపురం, కోటిపల్లి, అన్నవరం, అరసవల్లి, శ్రీకూర్మం చూసుకొని గురువారం విశాఖ చేరుకున్నారు. ఇక్కడ సింహాచలం దర్శనం పూర్తి చేసుకున్న తర్వాత నేరుగా అరకు లోయకు వెళ్లారు. అక్కడ నుంచి గురువారం సాయంత్రం 5 గంటలకు అరకు నుంచి భద్రాచలం వెళుతున్న క్రమంలో దుర్ఘటన జరిగింది. కాగా, హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఘటనాస్థలాన్ని, స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాలను పరిశీలించారు. క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం తరఫున రూ 2 లక్షలు పరిహారంగా ఇవ్వనున్నట్లు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రకటించారు. తీవ్రగాయాలైన వారికి రూ.2 లక్షలు, సాధారణ గాయాలైన వారికి రూ. 50 వేలు ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరు

**త్వరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి**

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు, జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో నిధులు మంజూరు..**

**జీహెచ్ఎంసీ కమిషనర్ ను కలిసి నిధులు మంజూరు చేయించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):-ఉప్పల్ నియోజకవర్గానికి మరో సారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గంలోని 10 డివిజన్లకు రూ.10 కోట్ల నిధులు వచ్చాయి.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో ఏకకాలంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.10 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.సీఎం, మంత్రి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ను కలిసి రూ.10 కోట్ల నిధులకు ఆమోద ముద్ర వేయించారు.

### కాప్రా సర్కిల్లో..

1.కాప్రా డివిజన్లోని కందిగూడలో రూ.15 లక్షలతో సీసీ నిర్మాణం,2.కాప్రా డివిజన్లోని హస్తినాపురికాలనీలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం.

3.కాప్రా డివిజన్లోని సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం..4. కాప్రా డివిజన్లోని హెచ్ఎంటీ కాలనీలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం.5.కాప్రా డివిజన్ సాకేత్కాలనీలోని శ్రీయుగ ఎన్క్లేవ్ ప్రాంతంలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం.6.ఏఎస్రావునగర్ డివిజన్లోని సౌత్ కమలానగర్లో రూ.27.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం.7.ఏఎస్రావునగర్ డివిజన్ సౌత్ కమలానగర్లోని సీనియర్ సిటిజన్ భవణానికి రూ.10 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం.8.ఏఎస్రావునగర్ డివిజన్ ఎంఐజీ, ఎల్ఐజీ కాలనీలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం. 9.ఏఎస్రావునగర్ డివిజన్లోని మహేష్నగర్లో రూ.12.50 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు.,10.ఏఎస్రావునగర్ డివిజన్లోని మహేష్నగర్లో రూ.20 లక్షలతో సీవరేజ్లైన్ నిర్మాణం.11.చర్లపల్లి డివిజన్ రైలు విహార్ కాలనీ, విద్యా మారుతినగర్, శుభోదయ కాలనీలో రూ.80 లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణం.

12.చర్లపల్లి డివిజన్లోని శుభోదయ, మీనాక్షీనగర్లలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం.13.హెచ్బీకాలనీ డివిజన్ మంగాపురంకాలనీ, ఇందిరానగర్లో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం.

14.హెచ్బీకాలనీ డివిజన్ రాజీవ్నగర్, నవోదయనగర్, కైలాసగిరి కాలనీలలో రూ.40 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం.

15.హెచ్బీకాలనీ డివిజన్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి కెనరా బ్యాంకు వరకు రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం.

16.మల్లాపూర్ డివిజన్ జనప్రియ టౌన్షిప్లో రూ.26 లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణం, విస్తరణ పనులు.

17.మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణకాలనీలో రూ.20 లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణం, విస్తరణ పనులు.

18.మల్లాపూర్ డివిజన్ పాత ఊరులోని గాంధీ విగ్రహం ప్రాంతంలో రూ.34 లక్షలతో ఆర్సీసీ పైపులైన్, సీసీ రోడ్డు నిర్మాణం.19.మల్లాపూర్ డివిజన్ బ్రహ్మపురికాలనీలో రూ.20 లక్షలతో సీవరేజ్లైన్ నిర్మాణం.20.నాచారం డివిజన్ రాంరెడ్డినగర్లో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం.21.నాచారం డివిజన్ రాఘవేంద్రనగర్కాలనీలో జాన్సన్ గ్రామర్ స్కూల్ ప్రాంతంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం.

22.నాచారం డివిజన్ కౌండిన్యనగర్, రాంనగర్, ఇందిరానగర్ ప్రాంతాలలో రూ.20 లక్షలతో సీవరేజ్ పైపులైన్ నిర్మాణం.

### ఉప్పల్ సర్కిల్లో..

23.చిలుకానగర్ డివిజన్లోని చిలుకానగర్ గుట్ట ప్రాంతంలో రూ.34.25 లక్షలతో వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం.24.చిలుకానగర్ డివిజన్ బీరప్పగడ్డలో రూ.15.75 లక్షలతో రామాలయం కమ్యూనిటీహాల్ నిర్మాణం.25.చిలుకానగర్ డివిజన్ చిలుకానగర్ గుట్ట ప్రాంతంలో రూ.30 లక్షలతో కురుమ సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణం. 26.చిలుకానగర్ డివిజన్లోని ఇందిరానగర్, పాత కల్లు కాంపౌండ్ గల్లీలలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం.27.హబ్సిగూడ డివిజన్లోని శ్రీనివాసపురంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం.28.హబ్సిగూడ డివిజన్లోని వెంకట్రెడ్డినగర్లో రూ.24.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం.

29.హబ్సిగూడ డివిజన్లోని రాంరెడ్డినగర్లో రూ.35.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం.

30.హబ్సిగూడ డివిజన్లోని శ్రీనివాసపురంలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం.31.రామంతాపూర్ డివిజన్లోని సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంతంలో రూ.60 లక్షలతో బాక్స్ డ్రైన్ నిర్మాణం.32.రామంతాపూర్ డివిజన్లోని భరత్నగర్ కమ్యూనిటీహాల్ కు రూ.20 లక్షలతో మరామ్మతులు.33.రామంతాపూర్ డివిజన్లోని గాంధీనగర్, వివేక్నగర్లలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం.34.ఉప్పల్ డివిజన్లోని శేషసాయినగర్లో రూ.45 లక్షలతో అంతర్గగత రోడ్ల నిర్మాణం.35.ఉప్పల్ డివిజన్లోని సౌత్ స్వరూప్నగర్, హన్మసాయినగర్లలో రూ.35 లక్షలతో కమ్యూనిటీ హాళ్ల బ్యాలన్స్ పనులు.36.ఉప్పల్ డివిజన్లోని చర్చికాలనీ, శ్రీరమణపురంలలో రూ.20 లక్షలతో నీటి సరఫరా, సీవరేజ్ పైపులైన్ల నిర్మాణపు పనులు మంజూరైనట్లు త్వరలో అట్టి పండ్లు చేపట్టినట్లు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.



## కాలభైరవుడి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లో కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శివ పార్వతి కళ్యాణం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయానికి వచ్చిన పరమేశ్వర్ రెడ్డి కీ అర్చకులు కన్నయ్య పంతులు,దేవాలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం లో నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో కాలభైరవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పూజల ప్రభాకర్, సభ్యులు ఈగ సంతోష్ ముదిరాజ్,నిధానకవి సుధాకర్,షమీర్పేట్ వినోద్ రెడ్డి, కంచమీది శివయ్య ముదిరాజ్, నయాబ్ వెంకటేష్, మహంకాళి ఆలయ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి,షమీర్పేట్ రాకేష్ రెడ్డి ,మంద మురలీకృష్ణ రెడ్డి,ఉపేందర్, రాజు పటెల్, సంజీవ్ రెడ్డి,వళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,ఎల్లూరి నర్సింహ రెడ్డి,లెక్కల అంజి రెడ్డి,దేవి రెడ్డి,బొమ్మ రత్నం,బీమ్ సేన్,ఉపేందర్ యాదవ్,తుమల్ల రాజేందర్ రెడ్డి,అలుగులు అనిల్ కుమార్,గరిదాస్ వెంకటేష్,సీసాల గణేష్,ప్రమోద,నాగూర్ భాషా,పీరంభి,మమత,రజిత తదితరులు పాల్గోన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలను అందజేసిన నియోజకవర్గం ప్రజలు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలు పలు ఆహ్వానాలను అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ వినతి

**వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించండి: టిడబ్ల్యూజేఎఫ్**

మేడ్చల్/ కుత్బుల్లాపూర్ (వాయిస్ టుడే) : మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టెల మల్లేష్, గడ్డమీది అశోక్ లు మాట్లాడుతూ... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

వయస్సు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఎమ్ ప్యానల్ మెంట్లో చేర్చాలి, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలని వివరించారు. రాష్ట్రంలో జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యలపై మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందించి మా పరిధిలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ గుప్తా, టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావలి మోహన్, సహాయ కార్యదర్శి పి.శంకర్, చిన్న బాబు, రఫి ఉద్దీన్ ఖాద్రి, ఎస్ ఆర్ కె న్యూస్ ఛానల్ చైర్మన్, రమేష్, కొండల్ రెడ్డి, పర్వీజ్ అహ్మద్, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద క్యాంప్ ఆఫీస్లో సమీక్ష సమావేశం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12(వాయిస్ టుడే): సమావేశంలో ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జిహెచ్ఎంసి పరిధిలోని 8 డివిజన్లు మరియు దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల డివిజన్ల విభజన ప్రక్రియను సమీక్షించారు. ప్రజల అభ్యంతరాలను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ ఇచ్చినా, జిహెచ్ఎంసి అవసరమైన వివరాలు ప్రజలకు అందించకపోవడం వల్ల పెద్ద ఎత్తున అయోమయం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే సమావేశంలో క్రింది ప్రధాన అంశాలను ప్రస్తావించారు:

1. డివిజన్ల విభజన ప్రక్రియ సక్రమంగా, విధివిధానాలకు అనుగుణంగా జరగలేదు.
2. పునర్విభజనకు అవసరమైన తాజాజిహెచ్ఎంసి డివిజన్ మ్యాప్లు ఇప్పటికీ జిహెచ్ఎంసి అందించలేదు.
3. ప్రతి డివిజన్ పరిధిని గుర్తించేందుకు అవసరమైన ఇంటి నంబర్ల వివరాలు ప్రకటించలేదు.
4. జనాభా లెక్కల ప్రకారం ఎన్యూమరేషన్ బ్లాక్ల వివరాలు వేళ్లడించలేదు.
5. పోలింగ్ బూత్ల జాబితా కూడా ప్రకటించలేదు.
6. కాలనీ పేర్లు స్పష్టంగా లేకపోవడం వల్ల ప్రజలు తమ డివిజన్ సరిహద్దులను గుర్తించలేకపోతున్నారు

ఈ ముఖ్యమైన వివరాల లేమితో జిహెచ్ఎంసి నిర్ణయించిన గడువు లోపల ప్రజలు ఎలా అభ్యంతరాలు సమర్పించగలరో ఎమ్మెల్యే ప్రశ్నించారు.

నియోజకవర్గ ప్రజలజిహెచ్ఎంసి ప్రయోజనాల దృష్ట్యా జిహెచ్ఎంసి వెంటనే:

డివిజన్ మ్యాప్లు, కాలనీ జాబితాలు, ఇంటి నంబర్ వివరాలు, పోలింగ్ బూత్ సమాచారం, ఎన్యూమరేషన్ బ్లాక్ డేటా అన్నివాటినీ పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు కూడా ఈ అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సంబంధిత జిహెచ్ఎంసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.



## ఎచ్ఏఎల్ కాలనీలో అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఎచ్ఏఎల్ కాలనీలో పంబూ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు..ఈ కార్యక్రమంలో స్వాములు, కాలనీ వాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## నాలెడ్జ్ ఐకాన్ స్కూల్కు ప్రతిష్టాత్మకమైన ట్రస్మ ఇన్నోవేటివ్ స్కూల్ అవార్డు



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12( వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం కాలనీ లో గల నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కు ప్రతిష్టాత్మకమైన ట్రస్మా ఇన్నోవేటివ్ స్కూల్ అవార్డు 2025-26 పురస్కారం లభించింది. యువతను ప్రేరేపించి భవిష్యత్తును ప్రకాశవంతం చేసే దిశగా స్కూల్ అందిస్తున్న వినూత్న బోధనా విధానాలు, సృజనాత్మకత, నాణ్యమైన విద్యా ప్రమాణాలు మరియు విద్యార్థుల నాయకత్వ లక్షణాల పెంపుకు చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో ట్రస్మ ప్రెసిడెంట్ మధుసూదన్ , ట్రెజరర్ రాఘవేంద్ర , జనరల్ సెక్రటరీ రమేష్ రావు పాల్గొని పురస్కారాన్ని అందజేశారు. ఈ అవార్డు మా స్కూల్ కు గర్వకారణమని, ఇది విద్యా సేవల్లో మరింత ముందుకు సాగడానికి ప్రేరణనిస్తుందని స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై .రాజేష్ కుమార్ తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం తమ స్కూల్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## ఘనంగా ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**భారీగా తరలివచ్చిన అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేసిన సతీష్ గౌడ్**

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రామ్మోహన్ గౌడ్లను కలిసి ఆశీర్వాదం తీసుకున్న సతీష్ గౌడ్**



ఎల్బీనగర్, వాయిస్ టుడే: బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్, సాహెబ్ నగర్ లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు బి.ఎన్.రెడ్డి నగర్ లోని ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సతీష్ కుమార్ గౌడ్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న చైర్మన్ సతీష్ కుమార్ గౌడ్ ను వేద పండితులు ఆశీర్వదించారు. దేవాలయ కమిటీ సభ్యులు సతీష్ గౌడ్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సతీష్ గౌడ్ శివ గురుస్వామి శిష్యులు బాణాసంచా కాల్చి,భారీ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారీ జనసందోహం తరలిరావడంతో ఆయన నివాస పరిసర ప్రాంతమంతా కోలాహలంగా మారింది. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ సభ్యులు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం 13 డిసెంబరు 2025

# మహిళా కార్మికులపై షాహి ఎక్స్ పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ (గార్మెంట్) కంపెనీ యాజమాన్యం వేధింపులు ఆపాలి




**కనీస వేతనం ఇవ్వాలి.. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమ...**

**లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా....**

సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): షాహి ఎక్స్ పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ (గార్మెంట్) కంపెనీ యాజమాన్యం లో పనిచేస్తున్న మహిళ కార్మికులపై వేదింపులు అపాలని, కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సిఐటియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు రమ హాజరై మాట్లాడుతూ.నాచారం పారిశ్రామిక ప్రాంతంలోని షాహి ఎక్స్ పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ (గార్మెంట్) కంపెనీ లో దాదాపు 1600 మంది మహిళా కార్మికులు 16 సంవత్సరాలుగా పనిచేస్తున్నారనీ, వీరికి 2011లో జారీ చేసిన జీవో ప్రకారం వేతనాలు అమలు చేస్తున్నారని, అంతకంటే ఎక్కువ వేతనాలు ఇస్తున్నారని చెబుతున్నారని, కానీ కార్మికులకు కేవలం 9000 మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం యాజమాన్యం ఇచ్చే జీతం తక్కువగా ఉందన్నారు. కనీస వేతనాలు పిఫ్ ఈఎస్ఐ లాంటివి ఇవ్వడం లేదనీ, వర్కర్స్ కి క్యాంటీన్ సదుపాయం కూడా కల్పించలేదన్నారు. ఇదేంటి అని ప్రశ్నిస్తే మహిళలని కూడా చూడకుండా వారిపై దాడులకు దిగుతున్నారని వాపోయారు. వారిని నిర్బంధించి పనులు చేయించుకుంటున్నారని ఆరోపించారు. వేతనాలు పెంచాలని దాదాపు 1200 మంది మహిళలు ధర్నాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని వెంటనే షాహి ఎక్స్ పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ కార్మికులకు వేతనాలు పెంచి ప్రత్యేక వసతులు కల్పించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ. మహిళా కార్మికులకు వేతనాలు పెంచాలని అంటే యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతుందని ఎండనకా వాననక మహిళలు ధర్నాలు చేస్తుంటే కనీసం ఏ ఒక్క ప్రజాప్రతినిధుడైన సంఘీభావం తెలుపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుంటే తెలంగాణ బిజెపి నాయకులు కార్మికులు చేస్తున్న ధర్నాలో పాల్గొనడం సిగ్గుచేటు అన్నారు. షాహి ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ లో పనిచేసే మహిళా కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు వివిఎస్ రావు, హైదరాబాద్ అధ్యక్షులు దశరథ్, మేడ్చల్ అధ్యక్షులు చంద్రశేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## క్రీడలు తనను తాను రక్షించుకోవడానికి ఎంతో దోహదపడతాయి...

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు...**

సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రీడాకారుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొం దించడంతోపాటు తనను తాను రక్షించుకునేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయనీ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. 41 వ, నేషనల్ సీనియర్, కర్యుగి,,14వ, నేషనల్ సీనియర్, పూంసస్,తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి తెలంగాణ,రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ,, మాజీ ఎంపీ, బూర నర్సయ్య గౌడ్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్, జితేందర్ రెడ్డి లు హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఆత్మరక్షణతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చన్నారు. పి ల్లల్లో వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి పోటీల్లో జయ అపజయాలు సర్వసాధారణమని, ఓడిపోయామని కుంగిపోరాదని వారు సూచించారు. మరోసారి ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో 10000,మంది పాల్గొనగా విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో, తెలంగాణ ఆర్గనైజర్ అధ్యక్షులు , డి,సతీష్ గౌడ్ , జనరల్ సెక్రటరీ, ఏ,ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్, బాబులాల్ పాల్గొన్నారు.



## పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత

**మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్**

సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): నిరుపేదలకు వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని, విద్య, వైద్య రంగాలను పేదలకు చేరువలో నిలుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీ కి చెందిన రాకేష్ తీవ్ర అస్వస్థతకు గురై ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయాన్ని ఆశ్రయించడంతో ఆదుకొనేందుకు, వైద్య సేవలకు వీలుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్.ఓ.సీ. పత్రాలను సమకూర్చి అందించారు. రూ.2 లక్షల ఎల్.ఓ. సీ. పత్రాలను సమన్వయకర్త రాజ సుందర్, ఇతర నేతాల సమక్షంలో అందించారు.




## హౌసింగ్ బోర్డు కాలని మూడు డివిజన్ల ప్రతిపాదనకు అభ్యంతరం వ్యక్తం తెలిపిన జనసేన నాయకులు కొల్లా శంకర్

కూకట్ పల్లి, డిసెంబర్ 12(వాయిస్ టుడే) గ్రేటర్ హైదరాబాద్ డివిజన్ల పునర్విభజన లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం లో పేద, మధ్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలోని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ, బాలాజీనగర్, వసంత్ నగర్ అని మూడు ముక్కలు చేసి విడతీయడం సబబు కాదు. ఇప్పటికే వాటర్, డ్రేనేజీ, ట్రాపిక్, అక్రమ కట్టడాలు, ఇళ్ల మద్య వైన్ షాపులు, హాస్టల్ వలన అంబులెన్సు లు పోవడానికి దారి లేకుండా ఇబ్బందులతో ఉన్న ప్రజలకు జీహెచ్ఎంసీ అధికారులు మరొక ఇబంది సృష్టించారు. ఒక గవర్నమెంట్ స్కూల్ లేక,100 పడకల హాస్పిటల్ లేక , లైబ్రరీ లేక, ఆట స్థలము లేక ఇబంది పడుతున్న ప్రజలకు ముగ్గురు కార్పొరేటర్లతో మరోసమస్య గా మారుతుంది. మోరీలు ఒక డివిజన్ లో పొంగితే మురికి నీరు వేరొక డివిజన్ లో పారడం ఇబ్బంది పడుతున్న ప్రజలు ఎవరి వద్దకు వెళ్ళాలని ప్రశ్నించారు. హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ ఈడబ్ల్యు ఎస్, ఎల్ఐజీ, ఎంఐజి, హెచ్ ఐజీ లో నివసించే ప్రజలను విడతీయకుండ అని ఒకరి సారధ్యం ఉండేలా పునరాలోచన చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు జనసేన తరుపున మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో అభ్యంత్రాన్ని వినతి పత్రంతో తెలిపారు.ఈ కార్యక్రమం లో కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

**కూకట్ పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన జె. తిమ్మప్ప**

కూకట్ పల్లి: డిసెంబర్ 12(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా జె. తిమ్మప్ప బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ముత్తు యాదవ్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు బదిలయ్యారు. ఆయన స్థానంలో ఆల్వాల్ పోలీస్ స్టేషన్ లో డిఐగా విధులు నిర్వహిస్తున్న తిమ్మప్ప కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తా అని తెలిపారు.

## కూకట్ పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన జె. తిమ్మప్ప




కూకట్ పల్లి: డిసెంబర్ 12(వాయిస్ టుడే): నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా జె. తిమ్మప్ప బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ముత్తు యాదవ్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు బదిలయ్యారు. ఆయన స్థానంలో ఆల్వాల్ పోలీస్ స్టేషన్ లో డిఐగా విధులు నిర్వహిస్తున్న తిమ్మప్ప కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తా అని తెలిపారు.

## కూకట్పల్లిలో 'కబ్జా' పర్వం.. పదేళ్ల అరాచక పాలనకు హైడ్రా సాక్ష్యం

**రూ. 20 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తుల లూటీకి ఎమ్మెల్యేదే బాధ్య**

**ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు.. జర్నలిస్టులనూ వదలని నైజం**

**రాజీనామా చేసి ప్రజాకోర్టుకు రావాలి: కాంగ్రెస్ నేత గాదె శివ చౌదరి**



కూకట్ పల్లి: డిసెంబర్ 12(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజకవర్గం గడిచిన పదేళ్లలో కబ్జాలకు, అరాచకాలకు అడ్డాగా మారిందని, స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై వచ్చినన్ని అవినీతి, భూకబ్జా ఆరోపణలు రాష్ట్రంలో మరే (బీఆర్ఎస్) ఎమ్మెల్యేపై రాలేదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారతో సాగించిన అక్రమాలను తీవ్రస్థాయిలో ఎండగట్టారు.

**రూ. 20 వేల కోట్ల ఆస్తుల రక్షణ**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే అత్యధికంగా చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాకు గురైంది ఒక్క కూకట్పల్లి నియోజకవర్గంలోనేనని శివ చౌదరి ఆరోపించారు. ఇటీవల 'హైడ్రా' చేపట్టిన చర్యలే ఇందుకు నిదర్శనమని, దాదాపు రూ. 20 వేల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను, చెరువులను హైడ్రా కాపాడిందని గుర్తుచేశారు. సాక్షాత్తూ ఎమ్మెల్యే నివాసానికి, క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న 'నల్లచెరువు'లోనూ 9 ఎకరాల స్థలాన్ని కబ్జా చేశారని, కోట్లాది రూపాయల విలువైన ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసి సుందరీకరణ పనులు చేపట్టిందని తెలిపారు.

**తెరవెనుక దందా.. అడ్డువస్తే ఖాకీలతో వేధింపులు**

నియోజకవర్గంలో ఏ స్థాయి నాయకుడైనా, వ్యాపారవేత్తయినా తనకు ఎదురు చెబితే.. అప్పటి పోలీసు అధికారులను గుప్పెట్లో పెట్టుకుని అక్రమ కేసులు బనాయించి వేధించేవారని, చివరికి అక్రమాలను ప్రశ్నించిన జర్నలిస్టులపైనా కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు.

**౦ సంక్షేమం శూన్యం - అవినీతి మాత్రం ఘనం......**

గత పదేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎమ్మెల్యే చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. పేదలకు ఒక్క రేషన్ కార్డు గానీ, ఇళ్ల స్థలాలు గానీ, ఇళ్ల పట్టాలు గానీ ఇవ్వలేకపోయారని, దళిత బంధు, బీసీ బంధు వంటి పథకాలు అర్హులకు అందలేదని విమర్శించారు. ఎమ్మెల్యే అండ చూసుకుని లోకల్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం స్థాయికి మించి అవినీతికి పాల్పడ్డారని, దొరికిన కాడికి దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రాజీనామా డిమాండ్.....**

బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో కూకట్పల్లి ప్రజలు, వ్యాపారులు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నారని శివ అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని నిరూపించుకునే చిత్తశుద్ధి ఆయనకు ఉంటే.. తక్షణం తన పదవికి రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలోకి రావాలని, ప్రజాకోర్టులో తీర్పు కోరాలని గాదె శివ డిమాండ్ చేశారు.



## కొత్త డివిజన్ పునర్విభజనలో వెంకటేశ్వర నగర్ పేరును డివిజన్గా చేర్చకపోవడం పట్ల కాలనీవాసులు ఆవేదన

కూకట్పల్లి, డిసెంబర్ 12(వాయిస్ టుడే)బీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి వెంకటేశ్వర నగర్ కాలనీ ప్రత్యేక చరిత్ర ఉందని కాలనీవాసులు అన్నారు. హైదరాబాదు మున్సిపాలిటీ సమయంలోనే ఈ ప్రాంతం కౌన్సిలర్ స్థాయిలో ఉండేదని నివాసులు గుర్తుచేశారు. ఆ తరువాత జీహెచ్ఎంసి ఏర్పాటుతో వెంకటేశ్వర నగర్ను ఇతర కాలనీలతో కలిపి వివేకానంద నగర్ డివిజన్లో విలీనం చేశారని తెలిపారు. వెంకటేశ్వర నగర్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నారని డివిజన్ పునర్వ్యవస్థీకరణలో అన్యాయం జరిగిందని నివాసులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన కొత్త డివిజన్ పునర్విభజనలో వెంకటేశ్వర నగర్ పేరును డివిజన్గా చేర్చకపోవడం పట్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమావేశంలో వెంకటేశ్వర నగర్ బ్లాక్ కమిటీలు, టెంపుల్ కమిటీలు, అఖిలపక్ష నాయకులు మరియు కాలనీవాసులు కలిసి 'వెంకటేశ్వర నగర్ జేఏసీ'ని ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర నగర్ను స్వతంత్ర డివిజన్గా ప్రకటించాలి అని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే, జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లకు ఫిర్యాదు చేయనున్నట్లు జేఏసీ స్పష్టం చేసింది.ఈ కార్యక్రమం లో సంజీవరెడ్డి, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి,కుమారస్వామి, వెంకటస్వామి సాగర్, వెంకట్ కుమార్, వేముల ఆంజనేయులు, దుర్గ ప్రసాద్, లక్ష్మీ నరసయ్య, కొత్త సత్యనారాయణ, చందుసాగర్, ముకయ, మునీశ్వరరావు, సత్యనారాయణ యాదవ్, భీమ్రావు, బొమ్మ శ్రీధర్, ఓదెల రమేష్, రాగుల యాదగిరి, అరవింద్, రామ్ చందర్, శ్యాము, రేణుక, పాల్గొన్నారు.



## తార్నాకలో కల్వకుంట్ల కవిత పర్యటన

నాచారం (వాయిస్ టుడే):ఉద్యమకారుడు పద్మారావు గౌడ్ మాజీ సీఎం కేసిఆర్కు, మాజీ మంత్రి కెటిఆర్కు దగ్గరి మనిషి. గత రెండు పర్యాయాలు మంత్రిగా, డిప్యూటీ స్పీకర్గా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా గత మూడు టర్మ్ లున్నారు. చంద్రబాబునగర్లో డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించాల్సి ఉండే అని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లాలో జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు శుక్రవారం తార్నాక మున్సిఫల్ డివిజన్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటించారు. మాణికేశ్వర్నగర్. లాలాపేట చంద్రబాబు నగర్ లోని ప్రజలను కలుసుకున్నారు. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీ వ్యవస్థాపకులు కోళ్ల వెంకటేష్ యాదవ్ స్థానికంగా ఉన్న 30 ఏళ్ల కాలం నాటి వాంబే గృహాలు శిధిలావస్థకు చేరి పెచ్చులూడుతున్నాయన్నారు. వాటిని తొలగించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలనీ కోరారు.

## కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి కూకట్ పల్లి సీఐ, డీఐ కూకట్ పల్లిబీ డిసెంబర్ 12(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూకట్పల్లి ఎస్ హెచ్ ఓ, మరియు డీఐ కూకట్పల్లి సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఈ సెషన్లో సురక్షితమైన ఆన్లైన్ పద్ధతులు, సైబర్ మోసాల నివారణ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగం హానికరమైన ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు మరియు సిబ్బంది నుండి మంచి స్పందన లభించింది. యువతలో అవగాహన కల్పించడంలో పోలీసులు చేసిన కృషిని ప్రిన్సిపాల్ శ్రీమతి చందన అభినందించారు.

# వీసా విజన్ కన్సల్టెన్సీపై చేసిన ఆరోపణ పూర్తిగా అవాస్తవం

## వీసా విజన్ కన్సల్టెన్సీ డైరెక్టర్ రఘువీరారెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 12: వీసా విజన్ కన్సల్టెన్సీ పై చేసిన ఆరోపణలు పూర్తిగా ఆవాసమని, అన్ని నియమ నిబంధనల ప్రకారము విద్యార్థులకు జర్మనీ భాషపై శిక్షణ ఇచ్చాము తప్ప ఎవరిని మోసం చేయలేదని వీసా విజన్ కన్సల్టెన్సీ డైరెక్టర్ రఘువీరారెడ్డి పేర్కొన్నారు, ఈ మేరకు తనపై, సంస్థపై వచ్చిన తప్పుడు ఆరోపణలపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిజానిజాలను వివరించారు. జర్మనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, లక్షల్లో డబ్బులు వసూలు చేసినట్లు, తమ సంస్థలో చదివిన విద్యార్థులు చేసిన ఆరోపణలు వట్టి, బూటకమని ఆయన ఆరోపించారు, మా వీసా విజన్ సంస్థ నిరుద్యోగ విద్యార్థులకు 8 నెలల వ్యవధిలో %ూా,1, ూా2, దీ1, దీ%2, ఇలా నాలుగు దశల్లో జర్మన్ భాష పై వారికి శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు, జర్మన్ లో ఉద్యోగాలు ఇప్పించడం విషయం మా సంస్థకు ఎలాంటి సంబంధం లేదన్నారు. మేము కేవలం మంచి నైపుణ్యం గల ఉపాధ్యాయులతో ఈ 15 మంది విద్యార్థులకు మూడు దశల్లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. చివరి దశలో %దీ%2, శిక్షణ తీసుకోకుండా ఈ విద్యార్థులు అమీర్పేట్ లోని మరో సంస్థలో చేరినట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఆ సంస్థ నిర్వాహకులు చెప్పినట్లుగా విద్యార్థులు తమ సంస్థ పై బురద చల్లడంతోపాటు డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ బెదిరించడంతోపాటు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం తమకు చాలా బాధ వేసిందన్నారు. విద్యార్థులు ఈ జర్మన్ భాషలో చేరే ముందు తమ సంస్థ రసీదులో అన్ని చదువుకున్న తర్వాత ఒకసారి ఫీజు చెల్లించిన తర్వాత తిరిగి రిఫండ్ ఉండదని క్లియర్ గా రాసి ఉన్నప్పటికీ విద్యార్థులు తమపై తప్పుడు ఆరోపణ చేశారన్నారు, మా వద్దకు వచ్చిన ఫస్ట్ బ్యాచ్ లోని 15 మంది విద్యార్థులు, కేవలం 50 వేల నుంచి లక్ష రూపాయలు వరకే చెల్లించారని, మిగతా డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తూ వేరే సంస్థలో చేరి, తమ సంస్థ పై, తప్పుడు ఆరోపణలతో బురదజల్లారని అన్నారు. తమ సంస్థలో విద్యార్థులకు మంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇచ్చి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ జర్మన్ భాష పైన ఇతర సంస్థలు, గంట నుండి రెండు గంటల వరకు క్లాసులు తీసుకుంటారు తప్ప మా సంస్థ మాత్రం ఏకంగా ఐదు గంటల పాటు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. అదేవిధంగా ఉదయం నుండి రాత్రి పది గంటల వరకు విద్యార్థులు స్వతగా చదువుకునేందుకు వసతి కల్పిస్తున్నామన్నారు, గత రెండు సంవత్సరాలుగా తమ సంస్థ అంచలంచెలుగా ఎదుగుతుందని, తమ ఎదుగుదలను చూసి వేరే సంస్థ, నిర్వాహకులు విద్యార్థులతో, తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాము విద్యార్థులను వీసాల పేరుతో మోసం చేయలేదని, తిరిగి వాళ్ళు వస్తే తప్పకుండా మరో, నాలుగో లెవెల్ లో శిక్షణ ఇచ్చి, వారికి ఉద్యోగాలు కల్పించే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు, ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని డైరెక్టర్ రఘువీరారెడ్డి, తెలిపారు, తమ సంస్థపై ఎన్ని ఆరోపణలు వచ్చినా, ఎంత బురద జల్లినా మొక్కవో నీ ధైర్యంతో ముందుకెళ్తామే తప్ప ఎక్కడ భయపడే ప్రసక్తే లేదన్నారు.



# అఖిలేష్ యాదవ్ - కేటీఆర్ భేటీ

### దేశ రాజకీయాలపై గంటన్నర కీలక చర్చ

### సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారులిలి

హైదరాబాద్, డిసెంబర్ 12: ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షుడు, లోక్‌సభ సభ్యుడు అఖిలేష్ యాదవ్ శుక్రవారం హైదరాబాద్ పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావును మర్యాదపూర్వకంగా కలిసి కీలక చర్చలు జరిపారు. బంజారాహిల్స్ నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో జరిగిన ఈ సమావేశానికి పలు ప్రముఖ నేతలు హాజరయ్యారు.

అఖిలేష్ యాదవ్‌ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర నేతలు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. తర్వాత అఖిలేష్ యాదవ్, కేటీఆర్, తన్నీరు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు గంటన్నర పాటు సాగిన ఈ చర్చల్లో దేశ రాజకీయాల తాజా పరిణామాలు, ప్రాంతీయ పార్టీల పాత్ర, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తుల ఆవశ్యకత, ప్రజా సంక్షేమ విధానాలు, భవిష్యత్‌లో ఆప్త సమన్వయం

అనే అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు వర్గాలు వెల్లడించాయి.

అఖిలేష్ యాదవ్‌తో వచ్చిన నేతలకు బీఆర్ఎస్ నాయకత్వం శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, మాధవరం కృష్ణారావు, బండారు లక్ష్మారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖరరెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కోతి కిశోర్ గౌడ్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ "దేశ రాజకీయ దిశ, ప్రాంతీయ పార్టీల కీలక భూమిక, ప్రజా సంక్షేమ విధానాలను బలోపేతం చేయడంలో పరస్పర సహకారం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు.

# గురుకులాల్లో 67 మంది విద్యార్థులకు అస్వస్థత



మాదాపూర్ : మాదాపూర్ చంద్రానాయక్‌తండా సర్కార్ బడిలో, బాగ్‌లింగంపల్లిలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తిని మొత్తం 67 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. అంతా క్షేమంగా ఉన్నారని వైద్యులు వెల్లడించారు. చంద్రానాయక్ పాఠశాలలో 44 మంది మధ్యాహ్న భోజనం చేశాక వాంతులు చేసుకున్నారు. ఉదయం నిర్మాణ్ సంస్థ అల్పాహారంలో బోండా, చట్నీ, పాలు సరఫరా చేయడంతో వారంతా అల్పాహారం తీసుకున్నారు. అనంతరం అక్షయపాత్ర వారు మధ్యాహ్న భోజనం తీసుకురాగా అన్నం, పప్పు, ఆలు కర్రీ, సాంబర్‌తోపాటు పాయసం వడ్డించారు. ఆతర్వాత కొద్దిసేపటికి విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ కొండాపూర్ ఆసుపత్రికి చేరుకొని చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించి మాట్లాడారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు.

బాగ్‌లింగంపల్లిలోని టెమ్రిస్ పాఠశాలలో.. బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల(టెమ్రిస్)లో కలుషిత ఆహారం తిని 23 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వారిలో 16 మంది కింగ్‌కోఠి ఆసుపత్రిలో, ఏడుగురు నిలోఫర్‌లో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీ కళ, ఎస్‌పీహెచ్ఓ (కింగ్‌కోఠి క్లస్టర్) డా.సాయిబాబా ఆసుపత్రిని సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కింగ్‌కోఠి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్‌బాబు మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. గురుకుల ప్రిన్సిపల్ వాణిశ్రీ మాట్లాడుతూ.. హాస్టల్‌లో 350 మంది పిల్లలు ఉంటారని తెలిపారు.



# నూతన వార్డు మెంబర్ కు సన్మానం

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే): శాతవాహన వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన ఆసిఫ్ నగర్ గ్రామ పంచాయతీ ఒకటో నంబర్ వార్డు మెంబర్ గా గెలుపొందిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దుర్గం అంజయ్య గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాతవాన వాకర్స్ సభ్యులు దుర్గం జగన్ గౌడ్,రాచమల్ల నారాయణ రెడ్డి,సిద్ధం మల్లేశం, కనకాచారి, పెరుక ఆనందరావు, ఎన్నం అంజయ్య,జవాజి ప్రసాద్, చిరంజీ మల్లేశం పాల్గొన్నారు.

# షాహీ ఎక్స్ పోర్ట్స్ కంపెనీ యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే తాట తీస్తాం

### సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి నారాయణ రాకతో స్పందించి వచ్చిన లేబర్ కమీషనర్, కంపెనీ యాజమాన్యం

### రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే మహిళా కార్మికుల సమస్యను పట్టించుకోవాలి

### కె. నారాయణ, సీపీఐ, మాజీ జాతీయ కార్యదర్శి



నాచారం (వాయిస్ టుడే ):నాచారం పారిశ్రామిక వాడలోని షాహి ఎక్స్పోర్ట్ గార్మెంట్స్ లిమిటెడ్ కార్మికుల చేపట్టిన 5వ రోజు నిరసన ధర్నా కార్యక్రమానికి సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి నారాయణ విచ్చేసి పూర్తి మద్దతు, సంఘీభావంను ప్రకటించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ. నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్ బోస్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి,కె. ధర్మేంద్ర, రచ్చ కిషన్, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్ ఇతర ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు. సిపిఐ జాతీయ నేత %ౖ%. నారాయణ సాయి ఎక్స్ ప్రెస్ మహిళా కార్మికులు చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నారని తెలుసుకొని ఆందోళన కార్యక్రమానికి వచ్చిన శ్యాంసుందర్ జాజుల %ణజూ% డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వివరణ: షాహి ఎక్స్పర్ట్స్ జిఎం మురళి లిఖిత పూర్వకంగా లేక రాసిచ్చారు వారం రోజుల గడువు కోరినట్లుగా, లేనియెడల లేబర్ ఆఫీస్ కి వచ్చి ఫిర్యాదు చేసి మళ్లీ మీ ఆందోళన కొనసాగించాలని మహిళ కార్మికులను శ్యాంసుందర్ జాజుల వారు కోరారు.

# ఎన్నికల ప్రచారానికి వెళ్లిన కుటుంబం.. ఇంట్లో చోరీ

ఘట్‌కేసర్: కుమార్తె సర్పంచిగా పోటీ చేయడంతో ఎన్నికల ప్రచారానికి కుటుంబం వెళ్లింది. ఇదే అదనుగా దొంగలు ఇంట్లో చోరీ చేసిన ఘటన మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ ఠాణా పరిధిలో జరిగింది. సీఐ బాలస్వామి కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌లో నివసిస్తున్న వ్యాపారి శంకర్‌నాయక్(51) పెద్ద కుమార్తె స్వర్ణలత.. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండలోని బాల్యలోక్య తండాలో సర్పంచిగా పోటీ చేశారు. ఈనెల 3న శంకర్‌నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రచారానికి వెళ్లారు. శుక్రవారం ఇంటి తాళం పగులగొట్టి ఉండటంతో స్థానికులు ఆయనకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు హడావుడిగా అవుషాపూర్‌కు వచ్చారు. ఇంట్లో భద్రపరిచిన 5 తులాల బంగారు నగలు, కొంత నగదు, విక్రయించాల్సిన దుస్తులు చోరీకి గురయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, డిసెంబర్ 12: ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ విద్యార్థులను కళాశాలకు రప్పించడంలో, చదివించడంలో అధ్యాపకులు బాధ్యతగా పనిచేస్తున్నారని అన్నారు. విద్యార్థుల్లో ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో జాగృతి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామన్నారు. కాచిగూడ జూనియర్ కళాశాల ఏర్పడి దాదాపు 60 సంవత్సరాలు అయినా చిన్నచిన్న మరమ్మతులు చేశారు తప్ప కళాశాల భవనానికి రంగులు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఒకే ప్రాంగణంలో ప్రైమరీ స్కూల్, ప్రైమరీ స్కూల్ బాలికల హాస్టల్, హైస్కూల్ తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల నడుస్తున్నాయని, నూతనంగా భవనాలు నిర్మించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. జాగృతి విద్యార్థి విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుమ్మడి క్రాంతి కుమార్, విద్యార్థి నేతలు. జాగృతి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భార్యను కాపురానికి పంపడం లేదని.. మామను హతమార్చిన అల్లుడు

జిన్నారం(అమీన్‌పూర్): భార్యను కాపురానికి పంపటం లేదంటూ మామతో అల్లుడు ఘర్షణకు దిగి.. అతడిని కత్తితో పొడిచి హతమార్చిన ఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ నరేశ్, మృతుడి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... బీరంగూడ మంజీరానగర్‌లో నివసించే చిత్తారి చంద్రయ్య(58) కుమార్తె కడమంచి లక్ష్మి తన భర్త రామకృష్ణతో గొడవ పడి మూణ్నెల్లుగా పుట్టింట్లోనే ఉంటుంది. ఈ రెండు కుటుంబాలు కూడా మంజీరానగర్‌లో పక్కపక్కనే ఉంటాయి. గురువారం రాత్రి 8 గంటలప్పుడు లక్ష్మితో గొడవ పడుతున్న రామకృష్ణను చంద్రయ్య అడ్డుకున్నాడు. కోపోద్రిక్తుడైన అల్లుడు.. మామను అంతు చూస్తానంటూ చెప్పి బయటికెళ్లాడు. అరగంట తర్వాత తిరిగి వచ్చి.. ఇంట్లో ఉన్న చంద్రయ్యను చొక్కా పట్టి లాక్కొచ్చి తనతో తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రగాయాలతో రక్తపు మడుగులో విలవిల్లాడుతున్న బాధితుడిని కుటుంబీకులు రామచంద్రాపురంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి పొద్దుపోయాక చంద్రయ్య మృతి చెందాడు. శుక్రవారం ఉదయం ఘటనా స్థలాన్ని సీఐ ఆధ్వర్యంలో పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# అట్లకాడతో బాలుడికి వాతలు

ఫిల్మ్‌నగర్: ఓ చిన్నారిపై ట్యూషన్ టీచర్ అమానుషంగా ప్రవర్తించింది. అట్లకాడను వేడి చేసి వాతలు పెట్టడంతో చిన్నారికి గాయాలయ్యాయి. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు, బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పెద్దపూడి మండలానికి చెందిన దంపతులు జీవనోపాధి కోసం నగరానికి కొన్నేళ్ల కిందట వలస వచ్చి షేక్‌పేట ఓయూ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. అపార్ట్‌మెంట్ సమీపంలోని శ్రీమానస (30) ఇంట్లో ఇంటి పనులు చేస్తున్న తల్లి తన కుమారుల్ని గత మూడు నెలలుగా ఆమె వద్దకు ట్యూషన్ పంపిస్తున్నారు. గురువారం సాయంత్రం పెద్దబ్బాయి (13) ట్యూషన్ అయిపోయాక ఇంటికి వచ్చాడు. ఏడేళ్ల చిన్న కుమారుడు రాలేదు. ఆరా తీస్తే అట్టకాడతో వాతలు పెట్టినట్లు తెలియడంతో శ్రీమానస ఇంటికి వెళ్లారు. అక్కడ చేతులు, కాళ్లు, ముఖంపై వాతలతో బాలుడు ఏడుస్తూ కనిపించాడు. గాయాల వల్ల తమ కుమారుడు నడవలేకపోతున్నాడని తండ్రి ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాలుడ్ని వైద్య పరీక్షల కోసం గోల్కొండ ఏరియా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. శుక్రవారం శ్రీమానసను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఇన్‌స్పెక్టర్ ఎస్.సంతోషం తెలిపారు.

# పదేళ్ల బాలుడిపై సవతి తండ్రి కర్కశం





కేశవగిరి: పొరుగు ఇంటి వారిని తిట్టాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి నేలకేసి కొట్టాడు. తీవ్రంగా గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఆలస్యంగా వెలుగు చేసిన ఈ ఘటన చాంద్రాయణగుట్ట ఠాణా పరిధిలో జరిగింది. సీఐ ఆర్.గోపి తెలిపిన వివరాల ప్రకారం.. ఘాజిమిల్లత్ కాలనీలో ఉంటున్న నఫీస్ బేగంకు మొదటి భర్తతో కుమార్తె(15), కొడుకు షేక్ అజ్మత్ అజ్‌హర్(10) సంతానం.. అనంతరం మాసబ్‌ట్యాంక్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ ఇమ్రాన్‌ను రెండో వివాహం చేసుకుంది. అజ్‌హర్ ఈ నెల 7న పక్కింటి వారితో గొడవ పడ్డాడు. దీంతో వారు మీ అబ్బాయి బూతులు తిట్టాడని షేక్ ఇమ్రాన్‌కు చెప్పారు. దీంతో ఆగ్రహించిన ఇమ్రాన్.. అజ్‌హర్‌ను చెంపదెబ్బలు కొట్టాడు. అంతటితో ఆగకుండా రోడ్డుకేసి కొట్టాడు. చెవుల నుంచి రక్తం రావడంతో బాధితుడిని తల్లి నఫీస్ బేగంతో కలిసి మొదట ఒవైసీ ఆసుపత్రికి అనంతరం గాంధీకి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఇమ్రాన్‌పై కేసు నమోదు చేశారు. చికిత్స పొందుతున్న అజహర్ శుక్రవారం మృతిచెందాడు. దీంతో పోలీసులు హత్య కేసుగా మార్చి పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.



## తొరూరు వాసవి క్లబ్ వాసవి క్లబ్ సేవలు ప్రశంసనీయం

### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ



తొర్రూరు, డిసెంబర్12 వాయిస్ టుడే : తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యం లో,పేదలకు, అవస రార్ధులకు విస్తృతంగా, సేవ లందిస్తుందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ .అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ సూచనల మేరకు సప్తభరణాలు కార్యక్రమాన్ని పట్టణంలో చేపట్టినట్లు వాసవి క్లబ్ తొర్రూర్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ చెప్పారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ రామకృష్ణ 2025 సం . కు రూపొందించిన క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ను ప్రతి ఒక్కటి వాసవి క్లబ్, వనిత,క్లబ్,క్లబ్,సభ్యుల,సహకారంతో ఈ సంవత్సరం సుమారు 10 లక్షల రూపాయల విలువ గల కార్యక్రమాలను,నిర్వహించామన్నారు. ఇందుకు సహకరించిన వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని చెప్పారు. ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరము గుడ్ విల్ క్లబ్ పర్యవేక్షణలను చేపట్టానని 300 క్లబ్ గా తొర్రూర్ కు విచ్చేసి వారు చేస్తున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూడడం జరిగిందని క్లబ్ వారు చేసిన ప్రతి ఒక్క సేవా కార్యక్రమం ప్రశంసనీయమని అన్నారు. తూర్పు ప్రాంతంలో వివిధ విభాగాలలో వాసవి క్లబ్ శాఖలను ఏర్పాటు చేసిన,వివిధ క్లబ్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారపు నిరంజన్ జిల్లా గవర్నర్.వేమిశెట్టి .కిషోర్ రామా ఉపేందర్,,ప్రొద్దుటూరి . గౌరీ శంకర్ తొర్రూర్ డివిజన్లోని పది వాసవి క్లబ్బుల పి ఎస్ టి లు జోన్ చైర్మన్లు, బిజ్జాల. అనిల్ కుమార్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు చిదిరాల.గీత నవీన్ కుమార్ ,ఇమ్మడి గీతారాణి వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారుల ముసుగులో బలవంతపు వసూళ్లు

### నిందితుల అరెస్టు : ఎస్సై జి ఉపేందర్

తొర్రూరు , డిసెంబర్ 12 వాయిస్ టుడే : గురువారం సాయంత్రం ధరావత్ ఆనంద్, ములుగు నివాసి, పోచంపల్లి గ్రామం పెద్ద వంగరలో తన బంధువుల ఇంటికి వెళ్లే క్రమంలో తొర్రూరు పాలకేంద్రం దగ్గర అక్కడి వైన్ షాప్ లో లిక్కర్ కొనుక్కొని తన కారులో వెళ్తుండగా, ముగ్గురు వ్యక్తులు పోలీస్ సైరన్ ఉన్న కారులో వారిని వెంబడించి, దారి మధ్యలో అడ్డగించి వారిని మేము ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులమని, కారును చెక్ చేసి, కారులోని మద్యం పట్టుకొని ఇప్పుడు మీ మీద కేసు అవుతుందని, లక్ష రూపాయలు ఇస్తేనే మిమ్మల్ని వదులుతామని బెదిరించారు. ఆ క్రమంలో ధరావత్ ఆనంద్ మరియు డ్రైవర్ కుమార్ ను అతని కారును బంధించగా ఇతను బెదిరిపోయి వాళ్ల బామ్మర్ది దగ్గర అప్పటికప్పుడు ఒక లక్ష రూపాయలను సర్దుబాటు చేసి, వీరికి ఇచ్చి కారును అతని డ్రైవర్ను విడిపించుకున్నారు. ముగ్గురు వ్యక్తులలో ఒకతను సివిల్ డ్రెస్ లో ఉండగా మిగతా ఇద్దరూ అయ్యప్ప స్వామి మాలలో ఉన్నారు. నిందితులు వాడిన కారును బట్టి వారిలో ఒకరూ జాటోత్ ఉపేందర్ సింగ్, తండ్రి: భద్రు, కేశ్యతండా ,పెద్దమంగ్యా తండా గ్రామం(వెలికట్టే) తొర్రూరు మండలం, ఇతను సిగ్నేచర్ డిజిటల్ స్టూడియో యాంకర్ గా పనిచేస్తున్నాడు, జర్నలిస్టును అని చెప్పుకొని తిరుగుతు బల వంతపు వసూళ్లు చేస్తూ చివరకు అతన్ని గుర్తించి, గురువారం రాత్రి అతన్ని వాళ్ళ ఇంటి వద్ద పట్టుకుని అరెస్టు చేయునైనది. అతని వద్దనుండి నేరానికి వాడిన కారును బాధితుల దగ్గర నుండి వసూలు చేసిన రూపాయలలో ఇతను తీసుకున్న రూపాయలు 50,000 అతని సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోనైనది .ఇతని నేరం ఒప్పుకోలు మేరకు మిగతా ఇద్దరి నేరస్తుల్లో ఒకరు ఒక ప్రముఖ వార్త పత్రికలో తొర్రూర్ విలేకరిగా మరోతను ఒక ప్రముఖ న్యూస్ ఛానల్ తొర్రూర్ రిపోర్టర్గా గుర్తించినైనది త్వరలోనే వారిని పట్టుకుని కోర్టు ముందు ప్రవేశపెడతామనీ తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్ తెలిపారు.

## సింగరేణి ఉద్యోగుల ఎన్నికల విధులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి: ఐఎన్టీయూసీ



మందమర్రి, డిసెంబర్ 12 (వాయిస్ టుడే) : సర్పంచ్ ఎన్నికల్లో విధులకు కేటాయించబోయే సింగరేణి ఉద్యోగులకు స్పెషల్ ఎలక్షన్ లీవ్ బదులుగా ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని ఐఎన్టీయూసీ నాయకులు శు క్రవారం మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రత్యేక ఎలక్షన్ లీవ్ కారణంగా ఉద్యోగులు ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆన్ డ్యూటీగా పరిగణిస్తే ఓడి మాస్టర్లు సంవత్సర మాస్టర్లలో కలవడంతో పాటు అలవెన్సులు పెరగడం, ప్లేడ్ డే లభించడం, ప్రోత్సాహకాలు అంతర్గత అసెస్మెంట్ మార్కుల్లో కూడా ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు ఆన్ డ్యూటీ లభించకపోవడం తీవ్ర అన్యాయమైందని, కనీసం ఈ సర్పంచ్ ఎన్నికల్లో అయినా యాజమాన్యం న్యాయంగా వ్యవహరించాలని ఐఎన్టీయూసీ నాయకులు కోరారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్, జాయింట్ సెక్రటరీ జగన్నాథ చారి తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకార్ల నుండి చర్చి ఆస్తులను కాపాడండి..

### న్యాయ స్థానాల తీర్పును అమలు చేయాలి

### ఏబీఎఫ్ఎమ్ఎస్ ప్రాపర్టీ కస్టోడియన్ మంద సురేందర్ బాబు



### బాప్టిస్టు సంఘాల నాయకుల సమావేశం...

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 12 :ఉన్నత న్యాయస్థానాల తీర్పులను గౌరవించకుండా అమలు చేయటంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అమెరికన్ బాప్టిస్టు ఫారెన్ మిషన్ సొసైటీ (ఏబీఎఫ్ఎంఎస్) ప్రాపర్టీ కస్టోడియ న్, హనుమకొండ ఫీల్డ్ సెక్రెటరీ మంద సురేందర్ బాబు ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఏబీఎస్ఎంఎస్ ఆస్తులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ మిషిన్ ఆసుపత్రి బాప్టిస్టు చర్చికి సంబందించి దేవుడి ఆస్తులను కబ్జాదారుల నుంచి విడిపించాలనే డిమాండ్ తో నగరంలోని ఉర్సులో గల తెలుగు బాప్టిస్టు చర్చిలో బాప్టిస్టు సంఘాల బాధ్యులు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద సురేందర్ బాబు మాట్లాడుతూ... చర్చికి సంబందించిన వేల కోట్ల రూపాయల ఆస్తులను మూడు దశాబ్దాలుగా కాపాడుకుంటన్నామన్నారు. కాగా కొందరు కబ్జాదారులు దేవుడి భూముల పై కన్నేసి అక్రమంగా చొరబడ్డారని తెలిపారు. ఆక్రమణల పై ఉన్నత న్యాయస్థానాల్లో కేసు వేయగా మద్రాసు, ఏపీ, తెలంగాణ హై కోరుల్లో దేవుడి భూములు, ఆస్తులను ఏబీఎఫ్ఎమ్ఎస్, పీఏబీసీ ట్రస్టులకు సంబందించిన ఫీల్డ్ చర్చిలకే చెందుతాయని పలుమార్లు తీర్పులను వెల్లడించాయన్నారు. గతంలో ఉన్నత న్యాయ స్థానాల్లో కబ్జాదారులు సైతం తప్పులు ఒప్పుకొని మరోసారి చర్చి ఆస్తుల జోలికి రామని వ ద్రాసు హై కోర్టు అండర్టేకింగ్ మాట ఇచ్చారని తెలిపారు. అయినప్పటికీ ఓరుగల్లు ఫరమ్ పేరుతో మళ్ళీ తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. అండర్ టేకింగ్ చేసిన మార్టిన్ లూథర్ సహా మరో ముగ్గురు కలిసి డెవలప్మెంట్ అగ్రిమెంట్ చేసి 70 శాతం బిల్డర్ ఇచ్చేలా లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని మిగతా 30 శాతంలో దేవుడి పేరు చెప్పి ప్రైవేటు వ్యక్తులకు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. వీరి పై న్యాయ స్థానాల్లో కేసు వేయగా వారి పై నేరం రుజువైందని తప్పుడు రిజిస్ట్రేషన్లను రద్దు పరుస్తూ హై కోర్టు తీర్పునిచ్చిందన్నారు. సదరు కబ్జాదారులు హై కోర్టు ఆర్డర్లను దాచిపెట్టి జిల్లా కోర్టులో ఎక్స్పర్టీ ఇంజక్షన్లను తీసుకోగా వాటిని సవాల్ చేస్తూ తాము కోర్టుకు ఆదారాలను చూపగా జిల్లా కోర్టులో సైతం కేసు కొట్టివేశాన్నారు. వెంటనే చర్చి భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని బాప్టిస్టు సంఘాలు రోడ్డెక్కడంతో వెంటనే కబ్జాదారులు హై కోర్టు నుండి స్టేటస్ కో తీసుకువచ్చారన్నారు. స్టేటస్ కో జిల్లా కోర్టు సూట్ తేలే వరకు అమలు అవ్వాల్సి ఉండగా జిల్లా కోర్టులో సైతం కేస్ డిస్మిస్ చేయటంతో స్టేటస్ కో కాల పరిమితి తీరిందన్నారు. 2007 నుండి చట్ట ప్రకారం అన్నీ హక్కులున్నా దేవుడి భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిని వెల్లగొట్టలేకపోతున్నామని ఆవేదనద వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం పై గతంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హౌజ్ కమిటీ మిషన్ ఆసుపత్రితో పాటు బాపిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ను సందర్శించి ఆక్రమణలు జరిగినది వాస్తవమే అని ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారని గుర్తు చేశారు. అయినప్పటికీ సదరు కబ్జాదారులు రాజకీయ, అధికారుల అండదండలతో ఇప్పటికీ అక్రమ నిర్మాణాలను వదిలి వెళ్ళటం లేదని ఆరోపించారు. కబ్జాలకు ఆజ్యం పోసిన కేసు అయిన నెల్లూరు లోక్ అదాలత్ ఆర్డర్ ను రద్దు పరుస్తూ 2025 నవంబరు 30 న అమరావతి హైకోర్టు తీర్పును వెలువరించిందన్నారు. ఈ తీర్పు ద్వారా ఎట్టి పరిస్థితుల్లో కబ్జాదారులు చర్చి భూముల్లోకి అడుగు పెట్టవద్దని అయినప్పటికీ కబ్జాదారులు తమ రాజకీయ అండదండలతో కబ్జాలోనే ఉండటం న్యాయ స్థానాల తీర్పుల గౌరవానికి భంగం కలిగిస్తుందని విమర్శించారు. ఈ విషయం పై కలెక్టర్, పోలీస్ కవీ షనర్లను కలిసి నివేదికలు సైతం అందించామన్నారు. త్వరలోనే తెలుగు బాప్టిస్టు సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు తెలిపారు. అక్రమదారుల నుంచి తమకు ప్రాణహాని ఉందని పోలీసు కమీషనర్ స్పందించి తమకు రక్షణ కల్పించి కోర్టు ఆదేశాలను అవ లు పరచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్టు సంఘాల నాయక లు పోలెపాక సుమన్, ఎల్ ఉమాప్రభాకర్, ఆర్ జయప్రకాశ్, ప్రభాకర్, డాక్టర్ థామస్ ప్రభాకర్, కె విజయ్ కుమార్. ఏలియా గుండేటి, ఫాస్టర్లు సునిల్ పాల్, ప్రమోద్, రాజేంద్ర ప్రసాద్, రవి, మధు, రాజు, ప్రసంగి, సాల్మోన్, డాక్టర్ మౌనిక, కమలా యోబు, రజిత జీవన్, ఫీల్డ్, బాపిస్ట్ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం రవాణా, విక్రయాలు, కొనుగోళ్లపై ప్రత్యేక నిఘా



**ఎన్నికల సందర్భంగా హోల్‌సేల్ రూపంలో భారీగా మద్యం అమ్మిన వారిపై,కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు.**

**ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన రోజు నుండి 90 కేసుల్లో 1337 లీటర్ల అక్రమ మద్యం సీజ్.**

**ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి :**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 12: రాజన్న సిరిసిల్ల జిల్లా లోని గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో హోల్‌సేల్ రూపంలో భారీగా మద్యం అమ్మిన వారిపై , కొనుగోలు చేసిన వారిపై నిఘా కఠినతరం చేసి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈసందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం 90 కేసుల్లో 1337 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు వెల్లడించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని,ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని , ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటామని,ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

## హెచ్ పి వి వ్యాధినిరోధక టీకాపై అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 12 : రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత సిరిసిల్ల ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాధినిరోధక టీకాపై 14 సంవత్సరాల నిండిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ నిరోధించగల హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా అవగాహన సదస్సు కొరకు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో నూతనంగా ప్రవేశపెట్టే హెచ్ పి వి టీకా (గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ నివారించడానికి) 14 సంవత్సరాల బాలికల జిల్లాలో సర్వే నిర్వహించడానికి అవగాహన సదస్సు శుక్రవారం రోజు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, డాక్టర్ సంపత్ కుమార్, డెమో రాజకుమార్, నవీన పాల్గొన్నారు.



## మంథన్ గోడ్ సర్పంచ్ ఎన్నికల్లో రాజేందర్ గౌడ్ జోష్

మక్తల్, డిసెంబర్ 12 : మక్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజేందర్ గౌడ్.. ప్రచారం జోరుగా సాగుతోంది. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. సర్పంచ్ గా గెలిపిస్తే ప్రధాన సమస్యలను పరిష్కరించి గ్రామస్తులందరికీ నిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇస్తున్నారు. మంత్రి వాకిటి శ్రీహరి గారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా బరిలో ఉన్నానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు కాకుండా.. మంత్రి నుంచి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని, యువకులు, మహిళ ఉపాధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 17వ తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకుంటున్నారు. ప్రచారంలో సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, క్రిష్టయ్య గౌడ్, నేతలు జె నర్సిములు, మ్యాథరి అశోక్, బోడి వెంకటప్ప, పులి మామిడి తిరుపతి, మ్యాతరి గాలెప్ప, రాజు, జోగు శేఖర్ పరశురాం, లంకాల వెంకటప్ప, ఆనంద్, కురువ సాబెన్న, కురువ ఎల్లు, కురువ అశోక్ ,కురువ శీను, ఇతర నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డేబీ అవగాహన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీడిసెంబర్ 12: రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, DLSA పి.లక్ష్మణాచారి సూచనల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే 2025 సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోగులు, వారి సహాయకులకు అవసరమైన సమాచారం, సేవలను ఒకే చోట అందించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించడం జరిగింది. ప్రజలకు ఉచిత, నాణ్యమైన ఆరోగ్య సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.ప్రవీణ్ కుమార్, సీ.ఎస్.సుమన్ మోహన్ రావు, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, ఆడెపు వేణు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో 17న పడిపూజ, మహా అన్నదానం

### -కర పత్రాన్ని ఆవిష్కరించినపత్రాన్ని

### అయ్యప్ప సేవ పరపతి సంఘం సభ్యులు



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 12 : నగరంలోని రంగశాయిపేట అయ్యప్ప సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న (బుధవారం) శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో 17వ పడిపూజ, మహా అన్నదానం, 15న నగర సంకీర్తన నిర్వహిస్తున్నట్లు కొల్లూరి యోగానంద్ గురుస్వామి తెలిపారు. శుక్రవారం స్థానిక జనతా పరపతి సంఘం ఆవరణలో గ్రామ పడిపూజ, మహా అన్నదానం, నగర సంకీర్తన మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కొల్లూరి యోగానంద్ గురుస్వామి మాట్లాడుతూ ఈనెల 15న (సోమవారం) సాయంత్రం 6 గంటల 15 నిమిషాలకు రంగశాయిపేటలోని మహంకాళి దేవాలయము నుండి స్వామి వారిని పురవీధులలో ఊరేగింపబడునని, కావున అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులు, కట్న కానుకలు సమర్పించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

**పడిపూజ, మహా అన్నదానం :** ఈ నెల 17న (బుధవారం) స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో రంగశాయిపేట గ్రామ 17వ పడిపూజ వేద బ్రాహ్మణోత్తములైన వెలిదే నరసింహమూర్తి, వెలిదే ప్రభాకర్ శర్మ, వెలిదే భార్గవ శర్మ, వెలిదే ప్రదీప్ శర్మ, రాపాక గోపి శర్మ ల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహింపబడునని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా తొర్రూరు కు చెందిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ సద్గురు భవాని దశమహా విద్యాసహిత మానసా దేవి ప్రత్యంగిరా దేవి ఉపాసకులు, కాశితాంత్రికులు, స్వర్ణ కంకణదారుడు కాకతీయ నంది అవార్డు మహాతాంత్రి అవార్డు, ఆనంద భారతి అవార్డు గ్రహీత కృపాకర్ గురుస్వామి ఈ పడిపూజకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పడిపూజకు భక్తులు, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పదునేట్టాంబడి పూజను కనులారా తిలకించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కత్తి ఎల్లా గౌడ్, బజ్జూరి వీరేశం, గంద్రాతి కుమార్, నందా రమేష్, అనుమాండ్ల రమేష్, దేవులపల్లి మధు, కుంట శ్రీధర్, శంకేశి శ్రీనివాసమూర్తి, బూర రవి గౌడ్, పాల రంజిత్, సోమ మనోహర్, పార్వతి శంకర్, బజ్జూరి ప్రభాకర్, దామెరకొండ కర్ణాకర్, బొమ్మగాని సతీష్, పోకల ఈశ్వర్, మిట్టపల్లి కపిల్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# భద్రాచలం నుండి పుణ్యక్షేత్రాలైన తిరుపతి, షిరిడికి ప్రత్యేక రైలు

**ఎంపీ రఘురాం రెడ్డి కృషితో మంజూరైన రైల్వే స్టేషన్ నుండి న్యూ గొల్లగూడెం వరకు రోడ్డు వెడల్పు పనులకు క్లియరెన్స్ ఇవ్వండి**

**కరోనాలో రద్దు చేసిన బెల్గావి, డోర్నకల్, కాజీపేట రైళ్లను తక్షణం పునరుద్ధరించండి**

**కొత్తగూడెం టు కొవ్వూరు రైల్వే లైన్ పూర్తి చేసి కొత్తగూడెంలో రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలి**

**రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదిన పూర్తి చేపించండి**

**రైల్వే జీఎం సంజయ్ కుమార్ వాత్సవను కలిసి వినతిపత్రం అందించిన ఎస్ సి ఆర్ డి ఆర్ యు సి సి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 12: భద్రాచలం రోడ్డు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సందర్శన పుణ్యక్షేత్రమైన భద్రాచలం పర్యటనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాత్సవను సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి ఆర్ యు సి సి నెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి తో పాటుగా చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కలిసి స్వాగతం పలికి ఘనంగా సత్కరించి పలు రైల్వే సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి పలు రైల్వే సమస్యలను జీఎం దృష్టికి తీసుకు వెళుతూ కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు గత మూడు సంవత్సరాలుగా నత్త నడక నడుస్తున్నాయని తక్షణమే పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు భక్తుల కోరిక మేరకు భద్రాచలం నుండి కలియుగ దైవమైన తిరుపతి పుణ్యక్షేత్రానికి షిరిడీకి ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తామని గతంలో రైల్వే అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వెంటనే ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని చెప్పారు. గతంలో కరోనా నేపథ్యంలో రద్దు చేసిన బెల్గావి ఎక్స్ప్రెస్ ను, డోర్నకల్– కాజీపేట ప్యాసింజర్ రైళ్లను తక్షణం పునరుద్ధరించి ఈప్రాంత ప్రజలకు రావాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా ఇటు కొవ్వూరు రైల్వే లైన్ ను అటు భద్రాచలం నుండి చత్తీస్గడ్ మీదుగా ఒరిస్సా లోని కిరణ్ డోల్ వరకు రైల్వే లైన్లు పూర్తిచేసి కొత్తగూడెం సెంటర్ గారైల్వే జంక్షన్ ఏర్పాటు చేసి కొత్తగూడెంప్రాంత అభివృద్ధికి సహకరించాలని చెప్పారు. డోర్నకల్ నుండి కొత్తగూడెం వరకు జరుగుతున్న డబుల్ రైల్వే లైన్ పనులను తక్షణమే పూర్తి చేపించాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ నుండి న్యూ గొల్లగూడెం వరకు రోడ్డు విస్తరణ కోసం కావలసిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి విజ్ఞప్తి మేరకు ఇండియన్ రైల్వే అధికారులు సమ్మతించడం జరిగిందని దీనికి బదులుగా ఖమ్మంలో ప్రభుత్వ స్థలాన్ని రైల్వే స్టేషన్ విస్తరణ పనులకు కేటాయించడం జరిగిందని కాబట్టి న్యూ గొల్లగూడెం రోడ్డు విస్తరణ పనులకు క్లియరెన్స్ వెంటనే ఇప్పించి కొత్తగూడెం అభివృద్ధికి సహకరించాలని కోరారు. కొత్తగూడెం నడి బొడ్డున రాజీవ్ పార్కు ఎన్జీవోస్ కాలనీకి అడ్డంకిగా ఉన్నటువంటి రైల్వే ట్రాక్ మీద గత అనేక సంవత్సరాలుగా ఉన్న రహదారిని తిరిగి పునరుద్ధరణ చేపించాలని విజ్ఞప్తి చేశారు

సమస్యలను సావధానంగా స్వీకరించిన జీఎం స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ జీఎం దిశా కమిటీ సభ్యులు ఆనందరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీకాంత్, ఎం.రామకృష్ణ కొత్తగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కోదుమూరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ కంభం పాటి రవి, జాయింట్ సెక్రెటరీ పల్లపోతు సాయిబాబా సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం గోపాలకృష్ణయ్య,సెక్రటరీ టు జి ఎం మల్లాది శ్రీనివాస్, సీనియర్ డిసిఎం సిఫాలి, ఏరియా ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, ఇన్స్పెక్టర్ పాషా, స్టేషన్ మేనేజర్ విశ్వనాథ్ తదితర రైల్వే అధికారులు పోలీసు అధికారులు వివిధసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలకు నిలయంగా హాథిరాం నాయక్ అంబ తండా...

**మాకు దిక్కెవరు మా జీవితాలకు ఒక దారి చూపండి?..**

**మాకు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వండి ప్రభుత్వానికి వినతి..**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 13 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం హతిరం అంబనాయక్ తండ సమస్యలకు నిలయంగా మారుతూ గ్రామంలోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవితాలు వెలదీస్తున్నారు. కనీసం బ్రతకడానికి కూడా విధి లేని పరిస్థితిలో ఒకే ఇంటిలో నాలుగైదు కుటుంబాలు కాలం వెలదీస్తున్నాయి ప్రభుత్వాలు మారిన పరిస్థితులు మారడం లేదు వారి జీవితాలలో వెలుగు నింపడం లేదు. గత ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టును నిర్మించేటప్పుడు హథిరాం అంబనాయక్ తండాలోని కొన్ని ఇండ్లను ప్రాజెక్టులోకి తీసుకొని మిగిలిన కొన్ని ఇళ్లను గ్రామపంచాయతీలో కలుపుకుంది కానీ వాటికి పరిహారాలు లేవు? గ్రామానికి ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ లేదు 2007 సంవత్సరం నుంచి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు దాదాపు చాలా మంది బ్రతుకుతెరువు నిమిత్తం పట్టణాలకు వెళ్లి కూలి పని చేసుకుంటున్నారు గ్రామంలో వృద్ధులు వారి జీవితాలను బిక్కుబిక్కుమంటూ భయాందోళన మధ్య గడుపుతున్నారు. వారి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం పరిమిషన్ ఇవ్వడం లేదు మరియు ప్రాజెక్టులో ముంపు బాధితులకు వచ్చే ఏ పరిహారం చెల్లించడం లేదు? నాయకులు మారుతున్నారు కానీ ఊరి యొక్క తలరాత మారడం లేదని ఆ ఊరి ప్రజలు అరణ్య రోదన పెడుతున్నారు గ్రామంలో అభివృద్ధి కుంటుపడింది. అభివృద్ధి చేద్దామంటే ప్రభుత్వం సహకరించడం లేదు? గ్రామానికి కనీసం రోడ్ సౌకర్యం లేదు మంచినీటి సౌకర్యం లేదు కరెంటు సౌకర్యం కూడా సరిగా లేదు అయితే ఈ గ్రామ ప్రజలు ఆటవిక గ్రామంలో ఉన్నామా లేదా జనావాసంలో ఉన్నామా అనే తెలియని చిక్కులో ఉన్నారు? పాలకులు మారిన ప్రజల జీవితాలు మారడం లేదని మా బ్రతుకులకు ఒక దారి చూపించే వారే కరువయ్యారని అక్కడి ప్రజలు కంటివెంట కన్నీరు పెడుతున్నారు అయితే ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను నిర్వహిస్తుంది కానీ గ్రామ అభివృద్ధి మాత్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదని హథిరాం అంబానాయక్ తండ గ్రామస్తులు తమ గోడును చెప్పుకున్నారు. గ్రామంలో కూలిపోయిన ఇళ్లలో గత కొన్ని సంవత్సరాలుగా కాలం వెల్లదీస్తున్నారుఆ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లేవు రేషన్ కార్డులు లేవు? ఏదైనా సమస్య వస్తే అనారోగ్యం వస్తే ఎక్కడికి వెళ్లాలని తెలియని పరిస్థితి ఇకనైనా పాలకులు మారుమూల ప్రాంతంలో ఉన్నతండాలను గ్రామపంచాయతీలో పట్టించుకోవాలని గ్రామాన్ని అభివృద్ధి చెందే విధంగా ప్రయత్నం చేయాలని మరియు హథిరాం అంబ నాయక్ తండ ప్రజల కనీస అవసరాలు తీర్చాలని కోరుకుందాం...

# ప్రచారంలో దూసుకుపోతున్న సద్దాం..





**ఆసక్తికరంగా మారిన వేలేరు సర్పంచ్ ఎన్నికలు**

**రంగంలోకి దిగిన జంగా రాఘవరెడ్డి**

**సద్దాం గెలుపు పక్క అంటున్న వేలేరు ప్రజలు..**

**ఎన్ని అడ్డంకులు వచ్చినా నా గెలుపు తథ్యం అంటు సద్దాం ధీమా..**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే వేలేరు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెబెల్ అభ్యర్థి సద్దాం హుస్సేన్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. వేలేరు లోనే ప్రతి ఇంటి ఇంటిని గడప గడపను తాకుతూ, ప్రజలను నేరుగా కలుస్తూ, ఆశీర్వాదం తీసుకుంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నాడు. వెళ్ళిన ప్రతిచోట సద్దాంకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సద్దాం హుస్సేన్ కుల మొత్తం లేని వ్యక్తి అని కల్మషం లేని మంచి మనిషి అని, ఆయన గెలుపు పక్కా.. అని వేలేరు ప్రజలు అంటున్నారు. సద్దాం కు పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ కరోనా లాంటి భయంకర సమయంలో కూడా సేవ చేసి అటు పారిశుద్ధ కార్మికులకు,ఇటు కరోనా బాధితులకు తన విలువైన సేవను అందించాడని పలువురు చెప్పుకుంటున్నారు. అలాంటి నాయకుడు తప్పనిసరిగా సర్పంచిగా గెలవాలన్న అవసరం ఉందని అంటున్నారు.

**రంగంలోకి దిగిన జంగా..**

వేలేరు ఎన్నికల సందర్భంగా తన ప్రధాన అనుచరుడు సద్దాం సర్పంచిగా బరిలో ఉండడంతో రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రంగంలోకి దిగారు. శుక్రవారం సద్దాం హుస్సేన్ కు మద్దతుగా వేలేరులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ సద్దాం హుస్సేన్ లాంటి యువ నాయకుడు నేటితరం రాజకీయాలకు అవసరమని.. గత కేసిఆర్ ప్రభుత్వంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎన్ని అపనిందలు వచ్చినా పార్టీని విడవకుండా ప్రజలతో మమేకమై సేవ చేస్తూ వేలేరు గ్రామాన్ని,వేలేరు ప్రజలను తన సొంత కుటుంబంగా,తన సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ వస్తున్నాడని అలాంటి వ్యక్తిని అధిక మెజారిటీతో గెలిపించి రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పాలని పిలుపునిచ్చారు. సద్దాంను గెలిపిస్తే అభివృద్ధిలో వేలేరు దూసుకుపోతుందని వేలేరు రూపురేఖలు మారుతాయని తెలిపారు. సద్దాం నిజమైన నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అని,అలాంటి వ్యక్తిని గెలిపించి కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవాలని అన్నారు. గతంలో సద్దాం పై అనేక కేసులు పెట్టారని ఎన్నో ఒత్తిడిలు చేశారని అన్నింటిని కూడా అధిగమించి నేడు మీ మధ్యలో ఉన్నాడని..కల్మషం లేని నాయకుడని ఆయనను ఆశీర్వదించాల్సిన అవసరం ఉందని జంగా రాఘవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సద్దాం హుస్సేన్ గెలుపు తథ్యమని ఆయనను గెలిపించుకుంటామని వేలేరు ప్రజలు గొంతెత్తి చెబుతున్నారు. సద్దాం తమ కష్టసుఖాల్లో ఉన్నాడని ఆయనను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సద్దాం అందరివాడని తన కుటుంబం కంటే వేలేరు ప్రజల కష్టాల్లో ముందున్నాడని కరోనా లాంటి కష్ట కాలంలో కూడా తమ వెన్నంటే ఉన్నాడని అంటున్నారు. ఎంతోమంది నాయకులు సర్పంచ్ గా,ఉప సర్పంచ్ గా గెలుపొంది డబ్బు,ఆస్తులు సంపాదించి వెళ్లి హన్మకొండలో స్థిరపడ్డారని కానీ, సద్దాం మాత్రం తమవెంటే ఉంటున్నాడని గ్రామ ప్రజలు తెలిపారు.

**నా గెలుపు తథ్యం..**

ఈ ఎన్నికల్లో తన గెలుపు పక్కా అని సద్దాం ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని ప్రజాసేవ ముఖ్యమని తనకు ఊహ తెలిసిన నాటి నుండి ప్రజల మధ్య ఉంటున్నానని వేలేరు ప్రజలు ఎల్లవేళల తనను ఆశీర్వదిస్తారని, తన కష్ట కాలంలో కూడా తనకు తోడుగా వెన్నంటి ఉన్నారని, ఎంతోమంది ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టినా వేలేరు గ్రామ ప్రజలు మాత్రం తనను తమ సొంత బిడ్డ లాగా భుజస్కందాల మీద మోస్తున్నారని అలాంటి ప్రజలకు సర్పంచ్ గా గెలిచి సేవ చేసి రుణం తీర్చుకుంటానని అన్నాడు. తన వెనుక మంత్రులు, ఎమ్మెల్యేలు, బలవంతులు లేరని జంగా రాఘవరెడ్డి లాంటి నాయకుడు నా వెన్నంటూ ఉంటే.. వేలేరు ప్రజల ఆశీర్వాదం ఉంటే విజయం నడుచుకుంటూ తన ఇంటికి వస్తుందని అన్నాడు. ఎన్ని పదవులు వచ్చినా సద్దాం మారడని,కాంగ్రెస్ పార్టీని విడవడని,వేలేరు ప్రజలను వదలడని తెలిపాడు. ముమ్మాటికి వేలేరు గ్రామ సర్పంచిగా అధిక మెజారిటీతో గెలిచి వేలేరు ప్రజల ప్రేమాభిమానాలను పొందుతానని, వేలేరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి సద్దాం హుస్సేన్ భీమా వ్యక్తం చేస్తున్నారు.

## నాగారం గ్రామసర్పంచ్ బరిలో సంగ కుమార్

**నిస్వార్థ సేవ నిజాయితీకి పట్టం కట్టండి ..**

**అభివృద్ధి సమాజ సేవ ఉన్నత విద్యావంతుడు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి ...**



హుస్నాబాద్ , వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం నాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సంగ కుమార్ పోటీచేయుచున్నారు .ఉన్నత విద్యావంతుడు సమాజ అభివృద్ధి లక్ష్యంగా సమసమాజ స్థాపన ధ్యేయంగా అడుగులు వేస్తున్నాడు గతంలో గ్రామానికి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు గ్రామ పెద్దల ఆశీస్సులు నిండుగా ఉన్నాయి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలు మరియు విద్యారంగ అభివృద్ధికి విశేషమైన కృషి సిసి రోడ్ల నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లు అనేక వంటి సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారుఅంతేకాకుండా యువకుడు ఉత్సాహవంతుడు నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన సంగ కుమార్ కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లడానికి కృషి చేస్తానని చెబుతున్నాడు అంతేకాకుండా గ్రామంలో ఉన్న సమస్యలను అధికారులతో చర్చించి మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని నాగారం గ్రామాన్ని సిద్దిపేట జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని గ్రామ ప్రజల యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అభివృద్ధి అంటే ఏమిటో చూపెడతానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ ఒక్కసారి కత్తెర గుర్తుకు ఓటు వేసి అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ ఒక్కసారి అవకాశం కల్పించాలని సర్పంచ్ గా గెలిపిస్తే పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటారని తెలుపడం జరిగింది. అంతేకాకుండా విద్య వైద్యం వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని మరియు జాతీయ అవార్డులు సాధించేవరకు పోరాటం చేస్తానని తెలియజేయడం జరిగింది.

## చికిత్స పొందుతూ బాలిక మృతి

రామకృష్ణాపూర్ డిసెంబర్ 12 (వాయిస్ టుడే): అన్నం తినమని తల్లి మందలించడంతో ఈనెల 1న గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు యత్నించిన బాలిక చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నారం గ్రామానికి చెందిన అక్షర(15) తల్లి అన్నం తినమని మందలించడంతో అదే రోజు రాత్రి సుమారు 8 గంటలకు ఇంట్లో ఉన్న గడ్డి మందును సేవించింది. విషయం గమనించిన తండ్రి సంతోష్ మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ కు తరలించారు. అయితే చికిత్స పొందుతున్న అక్షర శుక్రవారం 12న శుక్రవారం ఉదయం మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై.జి రాజశేఖర్ తెలిపారు.

## సేవే ధ్యేయంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందుల బాలచందర్ పరుగులు

**“చేయి సహాయం కోసం” గ్రామంలో మంచి మనసున్న నాయకుడిగా కందుల బాలచందర్**

**నిత్యసేవతో ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన అభ్యర్థి**

**ఆపదలో ‘అన్న’ అంటూ పరుగులు ు గ్రామం పొగడ్తలు**



ముదిగొండ మండలం డిసెంబర్ 12 వాయిస్ టుడే : వెంకటాపురం గ్రామంలో సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందుల బాలచందర్ ప్రజల మధ్య మంచి పేరు సంపాదించుకున్నారు. ఆపదలో ఉన్నవారికి తక్షణంగా సహాయం అందించడం ఆయనకు అలవాటుగా మారింది. గ్రామంలో ఎవరి దగ్గర ఆయన పేరెత్తినా “మంచి మనసున్న వాడు%ఠా% చేయూత కోసం ఎప్పుడైనా ముందుంటాడు” అన్న స్పందనే వినిపిస్తుంది. తరతరాలుగా సాగుతున్న సేవా పరంపర బాలచందర్ కుటుంబంలో ప్రజా సేవ అనేది ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న పంథా. గతంలో ఆయన తండ్రి, తాతయ్యలు గ్రామంలోని పేద కుటుంబాల కోసం రెండు ఎకరాల భూమిని దానం చేసిన విషయం ఇప్పటికీ గ్రామ పెద్దలు గుర్తుచేసుకుంటారు. అదే ధోరణిని కొనసాగిస్తూగ్రామంలో ఇళ్లులేని నిరుపేదలకు రూ. 2 కోట్ల విలువైన భూమిని 100 గజాల చొప్పున ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు బాలచందర్ ప్రకటించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నిత్యసేవలో ముందుండే బాలచందర్ ప్రతి ఏడాది పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, బల్లలు అందించడం, మృతుల కుటుంబాలకు నగదు, బియ్యం సహాయం అందించడం, రోడ్డు ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితుల్లో వెంటనే స్పందించడ,ఇలా గ్రామంలో అవసరం వచ్చిన ప్రతిసారీ బాలచందర్ ముందుగా నిలుస్తారని గ్రామస్థులు అంటున్నారు. గ్రామ పెద్దలు కూడా “మన గ్రామంలో ఎవరైనా ఇబ్బంది పడితే మొట్టమొదట గుర్తుకు వచ్చే వ్యక్తి బాలచందర్” అని పేర్కొన్నారు.

ప్రజలే నా బలం బాలచందర్ “నాకు ఉన్నదంతా ప్రజల కోసమే. నలుగురికి పనికొస్తే అదే నాకు సంతృప్తి. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధికి కృషి చేస్తాను” అని కందుల బాలచందర్ తెలిపారు. ప్రజల్లో మంచి స్పందన తన సేవలు, దాతృత్వం, అందరికీ అందుబాటులో ఉండే స్వభావం కారణంగా ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఎన్నికల సందర్భంలో ఆయన పట్ల సమాజంలోని వివిధ వర్గాల్లో సానుకూలత పెరుగుతోంది. గ్రామ పెద్దలు కూడా “మన గ్రామానికి నిజంగా అండగా నిలిచే వ్యక్తి బాలచందర్ మాత్రమే” అని అభిప్రాయపడుతున్నారు.

## అసంపూర్తి రోడ్డుతో అవస్థలు

ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల అర్బన్ పార్కుకు వెళ్లే రోడ్డు అసంపూర్తిగా ఉంది. నిర్మాణ పనులు నిలిచిపోవటంతో రాకపోకలకు ఇబ్బందవుతోంది. నిత్యం వేల మంది ఈ రహదారిలోనే అటవీ పార్కును సందర్శించేందుకు వెళ్తుంటారు. రోడ్డు నిర్మాణం కోసం 2024, నవంబరు నెలలో నగరపాలక సంస్థ నిధులు రూ.2కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో వైరారోడ్డు నుంచి పార్కు వరకు సీసీ రోడ్డును, డివైడర్లను అభివృద్ధి చేయాల్సి ఉంది. ప్రధాన రోడ్డు నుంచి కొద్ది దూరం వరకు రోడ్డు పూర్తి కాలేదు. కంకరలేచి ఉంది. అదేవిధంగా మధ్యలో కొంతదూరం వరకు డివైడర్లను నిర్మించారు. వాటికి ఇరువైపులా ఉన్న రోడ్డును ఇంతవరకు పూర్తి చేయలేదు. స్థల వివాదం నేపథ్యంలోనే పనులకు బ్రేక్ పడిందని తెలుస్తోంది. ఇంకోపక్క కంకర లేచి ఉండటంతో సందర్శకులు నడవాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పార్కు నుంచి బయలుదేరి ప్రధాన రోడ్డు వరకు రావాలంటే తల ప్రాణం తోకకు వచ్చినట్టవుతోంది. ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు సైతం వెళ్లేందుకు కూడా రోడ్డు అనుకూలంగా లేదు. శని, ఆదివారాల్లో పార్కుకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్ అధికారులను వివరణ కోరగా నిర్మాణ స్థలం తమదంటూ కొందరు ప్రతిఘటించటంతో పనులు నిలిచిపోయినట్టు తెలిపారు.